


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర



సంపుటి 11 | సంచిక 89 | కర్నూలు | ఆదివారం 10-05-2026

SREECHAKRA TELUGU DAILY

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# ప్రధాని మోడీ ఆత్మీయ పరామర్శ

## 97 ఏళ్ల మఖన్‌లాల్ సర్కార్‌కు పాదాభివందనం



కోల్‌కతా,మే9(శ్రీచక్ర) పశ్చిమ బెంగాల్‌లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పశ్చిమ బెంగాల్ కొత్త ముఖ్యమంత్రిగా సువేందు అధికారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో వేదికపై 97 ఏళ్ల వృద్ధుడు మాఖన్ లాల్ సర్కార్ పాదాలకు మోదీ నమస్కరించడం చర్చనీయాంశంగా మారింది. ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.వేదికపై మాఖన్ లాల్ సర్కార్‌ను సన్మానించి, కౌగలించుకున్న ప్రధాని, అనంతరం ఆయన కాళ్లకు నమస్కరిం చారు. బెంగాల్‌లోని సిలిగురికి చెందిన మాఖన్ లాల్ సర్కార్ బీజేపీ సీనియర్ నాయకుడు. ఆయన భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడైన శ్యామ్ ప్రసాద్ ముఖర్జీకి సన్నిహితుడిగా మెలిగారు. ఆయనకు సహాయకుడిగా పని చేశారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణానంతరం జరిగిన అంతిమ యాత్రలో కూడా మాఖన్ లాల్ పాల్గొన్నారని బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య తెలిపారు. కాంగ్రెస్ పాలన సమయంలో దేశభక్తి గీతం పాడినందుకు ఢిల్లీ పోలీసులు మాఖన్ లాల్ సర్కార్‌ను అరెస్టు చేసిన సంఘటనను కూడా బీజేపీ నేతలు గుర్తు చేసుకున్నారు. కోర్టులో క్షమాపణ చెప్పడానికి కూడా మాఖన్ లాల్ నిరాకరించారట. కోర్టులో కూడా అదే పాటను మళ్లీ పాడారట. దీంతో న్యాయమూర్తి.. మాఖన్ లాల్ తిరుగు ప్రయాణ ఖర్చులకు అవసరమైన వంద రూపాయలు ఇవ్వాలని ఆదేశించారట. బెంగాల్‌లో తొలిసారి బీజేపీ అధికారంలోకి రావడంతో ఆ సీనియర్ నాయకుడికి బీజేపీ నేతలు తగిన గౌరవం కల్పించారు.



# పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవానికి సీఎం చంద్రబాబు

అమరావతి:(శ్రీచక్ర) పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. ఈ మేరకు కోల్‌కతా వెళ్లేందుకు బయలుదే రారు. ఈరోజు( శని వారం) ఉదయం 7:05 గంటలకు ఉండవల్లి నివాసం నుంచి విజయ వాడ ఎయిర్‌పోర్టుకు హెలికాప్టర్‌లో బయలుదేరారు. విజయవాడ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న అనం తరం ఉదయం 7:40 గంటలకు కోల్‌కతాకు విమాన ప్రయాణం చేయనున్నా రు. ఉదయం 9:20 గంటలకు కోల్‌కతాలోని నేతాజీ సుభాశ్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయానికి సీఎం చంద్రబాబు చేరుకోనున్నారు.అనంతరం బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్‌కు రోడ్డుమార్గంలో సీఎం




చంద్రబాబు వెళ్లనున్నారు. ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొనున్నారు. మధ్యాహ్నం 1:45 గంటలకు కోల్‌కతా నుంచి హైదరాబాద్‌కు బయలుదేరుతారు. మధ్యాహ్నం 3:45 గంటలకు బేగంపేట ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుంటారు. అనంతరం జూబ్లీహిల్స్ నివాసానికి సీఎం చంద్రబాబు వెళ్లనున్నారు. కాగా, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా సువేందు అధికారి బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, పలువురు కేంద్ర మంత్రులు, ఎన్డీఏ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పెద్దఎత్తున బీజేపీ శ్రేణులు హాజరుకానున్నారు.

# 50 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా విశాఖ అభివృద్ధి

## రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర రింగు రోడ్డు

## వీఎంఆర్డీఏ మాస్టర్‌ప్లాన్‌పై మంత్రి నారాయణ సమీక్ష



విశాఖపట్నం,మే9((శ్రీచక్ర) : రానున్న 50 ఏళ్లలో విశాఖ నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సెమీ రింగురోడ్డు నిర్మిస్తున్నామని ఏపీ మంత్రి నారాయణ అన్నారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర రింగు రోడ్డు నిర్మాణం చేపడతామని చెప్పారు. వీఎంఆర్డీఏ మాస్టర్‌ప్లాన్‌పై మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌తో కలిసి అధికారులతో నారాయణ సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరం. దీనిపై ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష నిర్వహించాం. మాస్టర్‌ప్లాన్ అంశంలో వచ్చిన వినతులపై ఈ సమావేశంలో చర్చించాం. ఎమ్మెల్యేల నుంచి అందిన వినతుల్లో 90 శాతం పరిష్కరించాం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ విస్తరించి ఉంది. ఈనెల చివరి నాటికి సెమీ రింగురోడ్డు డీపీఆర్ సిద్ధమవుతుంది. భోగాపురం ఎయిర్‌పోర్టుకు ఏడు కనెక్టింగ్ రోడ్లను వీఎంఆర్డీఏ నిర్మిస్తోంది. ఇప్పటికే మూడు పూర్తయ్యాయి. భోగాపురం ఎయిర్‌పోర్టుకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రూ.14వేల కోట్లతో తాగునీటి ప్రాజెక్టు వస్తోంది. ఇది పూర్తయితే 95 శాతం ఇళ్లకు తాగునీరు అందుతుందని మంత్రి నారాయణ వివరించారు. మాస్టర్ ప్లాన్ మేరకు విశాఖ పట్టాణాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ అన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. నగరం అభివృద్ధి చెందాలంటే మాస్టర్ ప్లాన్ అవసరమని ఆయన తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామమని మంత్రి వెల్లడించారు. 'నగరం అభివృద్ధి చెందాలి అంటే మాస్టర్ ప్లాన్ అవసరం. 6,836 చదరపు కి.మీ పరిధిలో వీఎంఆర్డీఏ ఉంది. 4,387.36 చదరపు కిలోమీటర్ల పరిధిలో మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. మిగిలిన ప్రాంతంలో రానున్న అక్టోబర్ నెలకు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేస్తాం. వీఎంఆర్డీఏ మాస్టర్ ప్లాన్‌పై వచ్చిన వినతులపై సమీక్షలో చర్చ జరిపాం. ఎమ్మెల్యేలు తీసుకువచ్చిన వినతులు 90 శాతం పైగా పరిష్కారం చూపాం. 2021లో రూపొందించిన మాస్టర్ ఎ÷-లాన్‌ను రీవిజిట్ చేయాలని ప్రజా ప్రతినిధులు సీఎంను కోరారు. దీనిపై భారీ ఎత్తున అభ్యంతరాలు వచ్చాయి. తొలుత 3720 అభ్యంతరాలు రాగా రెండవసారి 1236 అభ్యంతరాలు వచ్చాయి. సమీక్షకు హాజరుకాని ఎమ్మెల్యేలతో చర్చించి మాస్టర్ ప్లాన్ ప్రకటిస్తాం' అని మంత్రి నారాయణ తెలిపారు. హైదరాబాద్ తరహాలో విశాఖలో సెమి రింగ్ రోడ్డు నిర్మించాలని సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. రాంబిల్లి నుంచి భోగాపురం వరకు 102 కి.మీ మేర సెమి రింగ్ రోడ్డు నిర్మాణం. ఈనెల చివరికి సెమి రింగ్ రోడ్డు డీపీఆర్ సిద్ధం అవుతుంది. అలానే భోగాపురం విమానాశ్రయంకు బీచ్ కారిడార్ ప్రతిపాదన ఉంది. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో ఎస్టీపీలు ఏర్పాటు చేస్తున్నాం. ప్రాపర్టీ టాక్స్ విషయంలో పాత విధానాన్ని కొనసాగిస్తున్నాం' అని మంత్రి నారాయణ వెల్లడించారు.మరో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖ ఎకనామిక్ కారిడార్ ఆధారంగా సమీక్ష సమావేశం జరిగిందని చెప్పారు. ఉత్తరాంధ్ర ప్రత్యేక అభివృద్ధి జోన్‌గా మారుతోందన్నారు.

# ఎపిలో పలువురు ఐఎఎస్‌ల బదిలీలు

అమరావతి,మే9((శ్రీచక్ర) ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఐఏఎస్ అధికారుల బదిలీలు, అదనపు బాధ్యతలపై శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న శశి భూషణ్ కుమార్‌కు జలవనరుల శాఖ బాధ్యతలు అప్పగించింది. జలవనరుల శాఖ స్పెషల్ సీఎస్, ఫుల్ అడిషనల్ ఛార్జ్ బాధ్యతల నుంచి సీఎస్ సాయి ప్రసాద్‌కు ప్రభుత్వం రిలీఫ్ ఇచ్చింది. పర్యావరణ, అటవీ శాఖ ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండేకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు జీఓ ఆర్టీ నెంబర్ 918ను సీఎస్ జి.సాయి ప్రసాద్ జారీ చేశారు.




# దుర్గమ్మను దర్శించుకున్న లోకేశ్

## పూర్ణకుంభ స్వాగతం పలికిన అధికారులు

విజయవాడ,మే9(శ్రీచక్ర) : ప్రముఖ పుణ్యక్షేత్రం విజయవాడ ఇంద్రకిలాద్రిపై కనకదుర్గమ్మను ఐటీ శాఖ మంత్రి, టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం ఆలయానికి వచ్చిన మంత్రికి దేవాదాయ కమిషనర్ రాంచంద్ర మోహన్, ఆలయ ఈవో శీనా నాయక్, పాలక మండలి చైర్మన్ బొర్ర రాధా కృష్ణ.. పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి ఆలయంలో లోకేశ్ ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దర్శనం అనంతరం లోకేశ్‌కు వేద పండితులు ఆశీర్వాదం అందించగా... అమ్మవారి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని ఆలయ అధికారులు అందజేశారు. లోకేశ్ రాకతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీగా దుర్గమ్మ ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ అభివృద్ధి గురించి అధికారులను మంత్రి అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అమ్మవారి దర్శనం కల్పించాలని అధికారులకు తెలిపారు. అనంతరం ఏపీ ప్రభుత్వ సలహాదారులు వేమూరి రవి కుమారు కుమారుడు కిరణ్ వివాహ వేడుకల్లో మంత్రి లోకేశ్ పాల్గొన్నారు.



# బిజెపి నాయకత్వ పటిమ అమోఘం

## బెంగాల్ సిఎం సువేందుకు పవన్ శుభాకాంక్షలు

అమరావతి,మే9((శ్రీచక్ర) : పశ్చిమ బెంగాల్‌లో తొలిసారి బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు కావడంపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సువేందు అధికారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పశ్చిమ బెంగాల్‌లో ఈ చరిత్రాత్మక విజయాన్ని సాధించడానికి సంవత్సరాల తరబడి పోరాటం చేశారన్నారు. దీనికి దృఢంగా నిలిచిన బీజేపీ బెంగాల్ నాయకత్వానికి, పార్టీ కార్యకర్తలకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా డిప్యూటీ సీఎం పవన్



కల్యాణ్ పోస్టు పెట్టారు. 'ప్రజాకేంద్రిత పాలనను అందించడంలో నూతన బీజేపీ ప్రభుత్వం విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. దీనిని కేవలం బీజేపీ లేదా పశ్చిమ బెంగాల్ విజయంగానే కాకుండా, భారత ప్రజల గెలుపుగా భావిస్తున్నాను. సంవత్సరాలుగా హింస, అరాచకం, అక్రమ వలసలు, తీవ్రవాద చొరబాట్లపై పెరుగుతున్న ఆందోళనలకు పశ్చిమ బెంగాల్ సాక్ష్యంగా నిలిచింది. ఇవి సామాజిక సామరస్యం, జాతీయ భద్రతకు తీవ్రమైన సవాళ్లను విసిరాయి. ఇలాంటి కీలక సమయంలో జాతీయ భద్రతను బలోపేతం చేయడానికి, బలమైన పాలనతో ఈ సవాళ్లను పరిష్కరించడానికి ఇచ్చిన ఈ ప్రజా తీర్పు గొప్ప ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ సందర్భంగా భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకుడు, దేశంలో ప్రత్యామ్నాయ రాజకీయ ఉద్యమానికి సైద్ధాంతిక పునాది వేసిన దార్శనికుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీకి నా నివాళులు. శ్యామా ప్రసాద్ జన్మస్థలమైన పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ సాధించిన విజయం.. ఆయన దార్శనికత, సిద్ధాంతానికి తగిన నివాళిగా నిలుస్తోంది. ఈ ప్రజా తీర్పు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని ప్రతిబింబిస్తోంది. ఈ అద్భుతమైన విజయానికి దోహదపడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, బీజేపీ పశ్చిమ బెంగాల్ అధ్యక్షుడు సమిక్ భట్టాచార్య, ప్రతి బీజేపీ కార్యకర్తకు నా హృదయపూర్వక అభినందనలు' అంటూ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

# విధ్వంసం నుంచి వికాస దిశగా పయనం

## భయం నుంచి భరోసా దిశగా రాష్ట్రం అభివృద్ధి

## మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

అమరావతి,మే9 విధ్వంస పాలన నుంచి వికాస పాలన వైపు రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు తీసుకెళ్తున్నారని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... 23 నెలల కూటమి పాలనలో భయపెట్టే రాజకీయాలకు ముగింపు పలికి, భరోసా కలిగించే పరిపాలన అందుతోందన్నారు. వైసీపీ హయాంలో ప్రజల సమస్యలు చెప్పుకోవడానికే భయపడేవారని.. నేడు ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. వైజాగ్ అంటే ఒకప్పుడు గంజాయి గుర్తొచ్చేదని.. నేడు గూగుల్, టీసీఎస్ వంటి ప్రపంచ స్థాయి సంస్థలు గుర్తుకొస్తున్నాయని మంత్రి అన్నారు. అరకు, పాడేరు ప్రాంతాల్లో గంజాయి తోటల స్థానంలో కాఫీ తోటలు విస్తరిస్తున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్రకు రైల్వే జోన్ సాధించడం కూటమి ప్రభుత్వ చరిత్రాత్మక విజయంగా చెప్పుకొచ్చారు. యువత చేతిలో ఆయుధాలు కాదు.. ఉద్యోగాలు, నైపుణ్యాలు, అవకాశాలు ఉండాలనేదే కూటమి ప్రభుత్వ ఆలోచన అని స్పష్టం చేశారు. అమరావతి నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా భూములు ఇవ్వడం రాష్ట్ర చరిత్రలో గొప్ప సంఘటనన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కేంద్ర సహకారంతో వేల కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చామని సంధ్యారాణి అన్నారు. గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి కఠిన చర్యలు చేపట్టామని తెలిపారు. జగన్‌కు ఇంట్లో వారిపైనే గౌరవం లేదని.. ఇక ప్రజలపై గౌరవం ఎలా ఉంటుందని ప్రశ్నించారు. అధికార దాహం కోసం యువత చేతికి కత్తులు, గొడ్డళ్లు ఇచ్చే వైసీపీ నేతల మోసపూరిత మాటలకు బలికావొద్దని.. కోడికత్తి శ్రీను ఉదంతాన్ని గుర్తు తెచ్చుకోవాలని సూచించారు. సూపర్ 6 పథకాలు గిరిజనులకు ఎంతగానో తోడ్పడుతున్నాయని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు.

## భోజనం గ్రామ శ్రీ ముక్తేశ్వరస్వామి ప్రతిష్టకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఆహ్వానం



నంద్యాల, మే 9 (శ్రీచక్ర): శ్రీశైల నియోజకవర్గం, బండి ఆత్మకూరు మండలం భోజనం గ్రామంలో ఈ నెల 11 వ తేదీ నుంచి 14 వ తేదీ వరకు జరిగే శ్రీ ముక్తేశ్వర స్వామి వారి ధ్వజ, పరివార సమేత శ్రీ లక్ష్మి, గణపతి, విగ్రహ ప్రతిష్ట మహోత్సవంకు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి కి ఆహ్వానం అందించి, ప్రచార కరపత్రం ఆవిష్కరణ చేశారు. శనివారం నంద్యాల పట్టణంలో భోజనం గ్రామ పెద్దలు ఎం. మనోహర్ రెడ్డి, సి. వెంకటేశ్వర్లు, నందకుమార్ యాదవ్, వడ్డె సురేంద్ర, వడ్డె కేదారనాథ్, బి. నాగేశ్వరావు, కిట్టు తదితరులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని మర్యాదపూర్వకంగా కలిసి భోజనం గ్రామంలో జరిగే విగ్రహ ప్రతిష్టకు రావాలని ఆహ్వానించారు.

## రేపటితో ముగియనున్న ఎల్ఆర్‌యస్ మేళా


**క్రమబద్ధీకరించుకోని ప్లాట్లపై కఠిన చర్యలు**
**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**



కర్నూలు, మే 9 (శ్రీచక్ర): నగర పరిధిలో ఉన్న అనధికార లేఅవుట్లలో ప్లాట్లను క్రమబద్ధీకరణకు లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్‌యస్) కు దరఖాస్తు చేసుకున్న వారు ప్రక్రియను సులభంగా పూర్తి చేసుకునేందుకు ఏర్పాటు చేసిన ఎల్ఆర్‌యస్ మేళా ఆదివారంతో ముగియనుందని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. శనివారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలో నిర్వహించిన మూడో రోజు ఎల్ఆర్‌యస్ మేళాలో పాల్గొన్న ఆయన, ఎల్ఆర్‌యస్ ప్రక్రియ పూర్తి చేసుకున్న దరఖాస్తుదారులకు అప్రూవల్ ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్ఆర్‌యస్ దరఖాస్తులను జాప్యం లేకుండా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రత్యేకంగా ఎల్ఆర్‌యస్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం ప్రారంభమైన ఈ మేళా ఆదివారంతో ముగియనుందని పేర్కొన్నారు. గడిచిన మూడు రోజుల్లో మొత్తం 102 దరఖాస్తులకు అప్రూవల్ ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరిగిందని, తద్వారా రూ.90.76 లక్షల ఫీజులు వసూలైనట్లు వెల్లడించారు. ఎల్ఆర్‌యస్ ప్రక్రియను పారదర్శకంగా, సులభంగా పూర్తి చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కమిషనర్ తెలిపారు. పట్టణ ప్రణాళిక అధికారులు, ప్లానింగ్ కార్యదర్శులు, ఎల్‌టిపిలు ఒకేచోట అందుబాటులో ఉండటంతో దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని సూచించారు. అలాగే క్రమబద్ధీకరణ చేయించుకోని భవిష్యత్తులో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఏపీలో.పీవీఎన్.మాధవ్..నాయకత్వంలో బలోపేతం అవుతున్న బీజేపీఆయన.పని.తీరు.స్ఫూర్తిదాయకం.బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి

మార్కాపురం మే 8 ( శ్రీ చక్ర)మార్కాపురం:×ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గదేశవ్యాప్తంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ నాయకత్వంపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతోందని, అందుకే ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ రోజు రోజుకూ బలోపేతం అవుతోందని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం వైసీపీ నాయకుడు చొప్పా వెంకటరెడ్డి మరియు పలువురు యువకులు బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మాధవ్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో ఎన్నడూ లేనివిధంగా శరవేగంగా అభివృద్ధి జరుగుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు నేరుగా.ప్రజలకు.చేరుతున్నాయని, ప్రతి వర్గానికి సమాన ప్రాధాన్యత కల్పిస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు.మోడీ పనితీరుకు ఇటీవల జరిగిన వివిధ రాష్ట్రాల ఎన్నికల ఫలితాలే నిదర్శనమని గుర్తు చేశారు.. పుధిచ్చేరి, పశ్చిమ బెంగాల్ లోతొలిసారిగా, అస్సాం లో హిమంత్ బిశ్వ శర్మ హ్యాట్రిక్ బిజెపి.ఘన.విజయం.సాధించిందని ఆయన గుర్తు చేశారు. అలాగే బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ ప్రజల సమస్యలపై స్పందిస్తున్న తీరు రాష్ట్ర ప్రజలను ఆకర్షిస్తోందన్నారు. ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటూ పార్టీని బలోపేతం చేయడానికి.ఆయనకృషిచేస్తున్నారని తెలిపారు..రాష్ట్రంలో తటస్థ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో బీజేపీ



వైపు ఆకర్షితులవుతున్నారని, మాధవ్ నాయకత్వాన్ని. బలపరుస్తున్నారని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ మరింత బలపడుతుందని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రా రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# పోష్ చట్టం కార్యస్థలాల్లో మహిళల సురక్షకు గట్టి కవచం

**సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్**





కర్నూలు, మే 9 (శ్రీచక్ర): జిల్లా యువజన సంక్షేమ శాఖ సెట్కూరు వారి ఆధ్వర్యంలోశనివారం రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో పోష్ చట్టం మరియు మహిళా సాధికారకత అనే అంశంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ కార్యస్థలాల్లో మహిళలపై లైంగిక వేధింపులను నిరోధించేందుకు 'పోష్ చట్టం' ప్రధాన ఆయుధంగా మారిందని,2013 డిసెంబర్ 9న అమలులోకి వచ్చిన ఈ చట్టం, మహిళలకు సురక్షిత పని వాతావరణాన్ని కల్పిస్తూ, వేధింపులకు వేగవంతమైన పరిష్కారాలు అందిస్తుందని తెలిపారు. ప్రధాన వక్త డాక్టర్ మాధవి శ్యామల పోష్ చట్టం పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 10 మంది లేదా అంతకంటే ఎక్కువ ఉద్యోగులున్న సంస్థలు ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని,ఫిర్యాదు చేసిన మహిళలు 3–6 నెలల్లోపు న్యాయం పొందవచ్చని వివరించారు. విశాఖా జడ్జిమెంట్ (1997) నుంచి ప్రారంభమైన ఈ పోరాటంలో ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హరాస్మెంట్ అట్ వర్క్ ప్లేస్ చట్టం మైలురాయిగా నిలిచిందని తెలిపారు. జిల్లా కలెక్టర్లను డిస్ట్రిక్ట్ ఆఫీసర్లుగా నియమించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో కూడా అమలు బలపడిందని,అధికారులు, విద్యార్థులు మరియు ప్రజలు అందరూ ఈ చట్టం గురించి తెలుసుకోవాలని, మహిళల సురక్షకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా వినియోగదారుల కమిషన్ సభ్యురాలు నజీమా కౌషర్ వినియోగదారుల రక్షణ చట్టం పై అవగాహన కల్పించారు.ఈ చట్టం వినియోగదారులకు తప్పుదారి పట్టించే ప్రకటనలు, డిఫెక్టివ్ వస్తువులు, సేవల లోపాలపై ఫిర్యాదు చేసే సౌలభ్యాన్ని అందిస్తుందని తెలిపారు.ఈ-కామర్స్, ఆన్‌లైన్ లావాదేవీలు కూడాఈ చట్టం పరిధిలోకి చేర్చబడ్డాయన్నారు. వినియోగదారులు జిల్లా, రాష్ట్ర, జాతీయ కమిషన్ల ద్వారా మరియు ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా కూడా పిర్యాదు చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఉషశ్రీ, సెట్కూరు సిబ్బంది నిదీష్ కుమార్, శ్రీనివాస్ సింగ్, మౌలాలి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పాలనలోనే దళిత, క్రైస్థవులకు రక్షణ, న్యాయం

**సీఎం చంద్రబాబు దృష్టికి దళిత, క్రైస్థవుల న్యాయమైన డిమాండ్ తీసుకెళ్లుతా**
**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి**



నంద్యాల, మే 9 (శ్రీచక్ర): దళితుల భవిష్యత్ కోసం ఆనాడే డాక్టర్ బి. ఆర్. అంబేడ్కర్, బాబు జాగ్జీవన్ రామ్ లు పనిచేసి రాజ్యాంగం ద్వారా దళితులకు హక్కులు, రక్షణ కల్పించారని, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అంతరానితన నిర్మూలనకు, దళితులకు పక్కాగృహాలు, సాగు భూమి అందించారని, దళితుల రక్షణకు ఎస్. సి. కమిషన్ ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. శనివారం నంద్యాల ఎస్ పి జి మైధానంలోని రైడర్ మెమోరియల్ హాల్ లో దళిత, క్రైస్థవుల రాష్ట్ర గర్జన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ దళిత, క్రైస్తవులకు స్వతంత్ర్య భారత దేశంలో తెలుగుదేశం పాలన దివంగత ఎన్ టీ ఆర్, విజనరీ లీడర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో న్యాయం జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజిత ఆంధ్రప్రదేశ్ లో సీఎం చంద్రబాబు దళిత, క్రైస్థవుల అభ్యున్నతికి అంకితభావంతో పని చేస్తున్నారని, ఎస్. సి కార్పొరేషన్ ఏర్పాటు చేసి సాగుభూమి అందించారని, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ దళిత బిడ్డల ఉన్నత చదువులకు ప్రత్యేక నిధులు కేటాయించి ప్రోత్సాహిస్తున్నారన్నారు. మీ న్యాయమైన డిమాండ్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లుతానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. నంద్యాల పార్లమెంట్ ఎన్నికల్లో దళిత, క్రైస్థవులు తన విజయానికి పూర్తి సహకారం అందించారని, మీ మేలు మరువలేనిది అన్నారు. పార్లమెంట్ దృష్టికి మీ సమస్య తీసుకొని వెళతానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. పార్లమెంట్ పరిధిలో మీకు ఏ సమస్య ఉన్నా తనను సంప్రదించండని కోరారు. దళిత కుటుంబాలు అంటే బైరెడ్డి కుటుంబంకు ఎంతో గౌరవం అని, టీడీపీ ఎమ్మెల్యే గా ఉన్న మా నాన్న బైరెడ్డి రాజశేఖరరెడ్డి మా గ్రామ సమీపంలో ఉన్న సంకిరేణిపల్లె గ్రామ సభ వద్ద దీనంగా ఏడుస్తున్నా రెండేళ్ల బాలికను చూసి ఎవరి బిడ్డ అని మా నాన్న గ్రామస్థులను ఆరా తీయగా మా గ్రామ దళిత కాలనీ బిడ్డ ఇటీవల వారి అమ్మా, నాన్న చనిపోయారు అనగానే గ్రామస్థుల అనుమతితో ఆ ఆడపిల్లను మా ఇంటికి తీసుకొచ్చి, మాతో సమానంగా ఉన్నత చదువు అందించి, బెంగళూరులో ప్రముఖ ఐ టీ కంపెనీలో జాబ్ చేస్తూ, ఇటీవల ఘనంగా పెళ్లి చేశారని, సమానత్వంకు మా బైరెడ్డి కుటుంబం ఇస్తున్న గౌరవం ఇదే అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దళిత, క్రైస్థవుల రక్షణకు, వారి భవిష్యత్ కు కట్టుబడి పనిచేస్తున్నారని, సీఎం చంద్రబాబు ద్వారా మీకు న్యాయం జరుగుతుందని, టీడీపీ మీకు అండగా ఉంటుందన్నారు. నంద్యాల జిల్లా టీడీపీ యువ నాయకులు ఎన్ ఎం డి ఫయాజ్ మాట్లాడుతూ దళిత, క్రైస్థవులకు టీడీపీ తోనే మేలు జరుగుతుందని, మీకు టీడీపీ అండగా, రక్షణగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాధ్ రెడ్డి, ఎనుముల రాజకుమార్, వేల్పుల. విజయ్ కుమార్, కేడెం విశ్వనాధం తో పాటు రాష్ట్రంలోని ప్రముఖ దళిత, క్రైస్థవ సంఘాల ప్రతినిధులు, ఫాస్టర్లుపాల్గొన్నారు.


## గోపూజతో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు





వెల్దుర్తి , మే 9 (శ్రీచక్ర): వెల్దుర్తి మండలం, మల్లేపల్లి గ్రామంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానము నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గత ఐదురోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో అత్యంత భక్తి శ్రద్ధలతో ముగిశాయి. శ్రీమద్రామాయణ, మహాభారత, భాగవతాది గ్రంథాలలోని ధర్మ సూక్ష్మాలను ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ప్రముఖ సాహితీవేత్త కవి రాజహంస డాక్టర్ తొగట సురేశ్ బాబు చేసిన ప్రవచనాలు భక్తులను ఎంతగానో ఆలోచింపచేశాయి. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ఆలయ అర్చకులు తిరునగరి రంగస్వామి, గ్రామ పెద్దలు కారం రామిరెడ్డి, భజన మండలి అధ్యక్షులు కె. రుక్మాంగధ రెడ్డి, హార్మోనిష్టు గొల్ల చిన్నయ్య, తబలిస్ట్ టి. రామాంజనేయులు, భజన మండలి సభ్యులు వి. శేఖర్, భాష్యం శీలయ్య, చిన్న మాధన్న, సూర మాదన్న, ఎల్లయ్య, వి. రామకృష్ణ, సుంకన్న,చిన్నగోవిందరెడ్డి,బి.మద్దిలేటి, యం. చిన్న రాముడు, పి. సిద్దయ్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రాజోలి లో శ్రీ భువనేంద్ర తీర్థుల పూజలు..



మంత్రాలయం, మే 9,(శ్రీచక్ర) : తెలంగాణ రాష్ట్రం, రాజవల్లిలో శ్రీభువనేంద్రతీర్థుల పూజలు పూర్తయ్యాయి. శనివారం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు ఆదేశాల మేరకు రాజోలిలోని శ్రీ భువనేంద్రతీర్థుల సన్నిధిలో, మూలబృందా వనం,ప్రాత: నిర్మాల్య అభిషేకం, విశేష పంచామృతాభిషేకం, మూలబృందావనానికి ప్రత్యేక పుష్పాలంకరణ,నైవేద్యం, బ్రాహ్మణుల అలంకారం, తీర్థప్రసాదం తదితర కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమంలో మంత్రాలయం సంస్కృత విద్యాపీఠం అధ్యాపకులు విద్వాన్, బండి శ్యామాచార్,విద్వాన్, వేణుగోపాలాచార్, విద్వాన్, శ్రీకాంతాచార్, మంత్రాలయం దాస సాహిత్య విద్వాంసుడు సులాది హనుమేశాచార్ ముఖ్య సంకలనకర్త అయ్యాడు.మరియు సుధ విద్యార్థులు, సిబ్బంది రవికులకర్ణి,పలువురు భక్తులు, శ్రీ మఠం శిష్యులు, పలువురు అభిమానులు పాల్గొన్నారు.

## డా. ఎం.ఏ. రాఘవేంద్రకు బుక్ ఆఫ్ వరల్డ్ ను.. ప్రధానం చేసిన పీఠాధిపతి



మంత్రాలయం, మే9,(శ్రీచక్ర) : హైదరాబాద్ ఎస్ఆర్ఎస్ పెయిన్ క్లినిక్ వ్యవస్థాపకులు, ఎం.పీ.టి న్యూరో, డ్రై నీడ్లింగ్ స్పెషలిస్ట్ అయినడాక్టర్ ఎం ఏ రాఘవేంద్ర కు అంతర్జాతీయ స్థాయి గౌరవం లభించింది.ప్రఖ్యాత హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సంస్థ నుండిపెయిన్ మేనేజ్‌మెంట్ మరియు ఫిజియోథెరపీ రంగంలో విశేష సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు అందుకున్నారు. శనివారం ఈ పురస్కారంమంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థుల స్వామిజీ అందజేశారు. డా. ఎంఏ రాఘవేంద్ర రోగులకు అందిస్తున్న సేవలలో ముఖ్యంగా శస్త్రచికిత్స లేకుండా చికిత్సఅధునాతన డ్రై నీడ్లింగ్ ఆస్ట్రేలియన్ చికిత్స ద్వారా సయాటికా నొప్పి, మెడ నొప్పి, వెన్నునొప్పి, మస్కులోస్కెలెటల్ సమస్యలు, న్యూరోలాజికల్ సమస్యలుకు ఆధునిక మరియు ఫలప్రదమైన చికిత్స అందిస్తున్నారు.ఈ లాంటి సామాజిక సేవలను గుర్తించి ఈ పురస్కారం దక్కడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. వైద్యం లో మరింత బాధ్యతను పెంచిందని, రోగులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఎస్ ఆర్ ఎస్ పెయిన్ క్లినిక్ సేవలుసయాటికా ట్రీట్‌మెంట్‌నెక్ పెయిన్ మేనేజ్‌మెంట్‌బ్యాక్ పెయిన్ రిహాబిలిటేషన్‌డ్రై నీడ్లింగ్ థెరపీన్యూరో ఫిజియోథెరపీస్పోర్ట్స్ ఇంజరీ రిహాబిలిటేషన్‌పోష్చర్ కరెక్షన్ థెరపీ ద్వారా గుర్తింపు పొందిన ఎంఏ రాఘవేంద్ర కు శేషవస్త్రం, మొమెంటో, ఫల, పుష్ప మంత్రాక్షితలు, పరిమళ ప్రసాదం ఇచ్చి సత్కరించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు అభినందించారు.



## పేద ప్రజలకు అందని వైద్యం వైద్య వ్యవస్థను భ్రష్టు పట్టించిన కూటమి ప్రభుత్వంవైసీపీ మైనార్టీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విమర్శ



మార్కాపురం మే 8 (శ్రీ చక్ర)మార్కాపురం వైసిపి హయాంలో ప్రజలకు రక్షణ కవచంగా నిలిచిన వైద్య వ్యవస్థను కూటమి సర్కారు వచ్చి వాటిని సర్వనాశనం చేసిందని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ విమర్శించారు. చాలా ఆసుపత్రులలో సరైన సౌకర్యాలు లేని కారణంగా రోగులు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే వైసిపి హయాంలో సకల సౌకర్యాలతో వైద్య వ్యవస్థ చాలా ప్రతిష్టంగా ఉండేదని ఆయన గుర్తు చేశాడు. నేటి ప్రభుత్వ ఆసుపత్రుల దుస్థితిని చూస్తున్న రాష్ట్ర ప్రజలు నాటి వైసిపి పాలనలోని వైద్య వ్యవస్థను గుర్తు చేసుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా కూటమి సర్కార్ వైద్య ఆసుపత్రులలో సకల సౌకర్యాలు సమకూర్చాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల పక్షాన వైసిపి ఉద్యమిస్తుందని ఆయన హెచ్చరించారు. వైసిపి పాలనలోని వైద్యావ్యవస్థ పతిష్టంగా ఉంటుందని త్వరలోనే జగనన్న సీఎం అవుతారని ప్రజలకు ఆరోగ్య భద్రత లభిస్తుందని ఆయన అభయమిచ్చారు.

## పలు వివాహా వేడుకలకు హాజరైన జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ ఇమ్మడి



మార్కాపురం మే 8( శ్రీ చక్ర)మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఇమ్మడి కాశీనాథ్ 1. మార్కాపురం పట్టణం శుభం కన్వెన్షన్ నందు కందగడ్ల కేశవ కుమార్తె వివాహా మహోత్సవానికి విచ్చేసి వధు, వరువులను ఆశీర్వదించడం జరిగింది. 2. మార్కాపురం పట్టణం సెవెన్ హిల్స్ నందు జానకి నారాయణ కుమారుడి వివాహా మహోత్సవానికి విచ్చేసి వధు, వరువులను ఆశీర్వదించడం జరిగింది. 3. మార్కాపురం పట్టణం బి కన్వెక్షన్ నందు కంచర్ల రవికుమార్ గౌడ్ గారి కుమారుడి వివాహా మహోత్సవానికి విచ్చేసి వధు,. వరువులను. ఆశీర్వదించడం జరిగింది. 4. దోర్నాల శ్రీ మహాదేవి మిని ఫంక్షన్ హాల్ నందు చింతగుంట్ల బాల పిచ్చయ్య కుమార్తె వివాహా మహోత్సవానికి విచ్చేసి వధు, వరువులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో జనసేన నాయకులు, మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థాన కమిటీ సభ్యులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, కంబం వెంకట రమణ, జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు ఆవుల వెంకట్, వీరిశెట్టి శ్రీనివాసులు, తిరుపతయ్య, పిచ్చయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## పాలమంగళం వంతెనకు రూ.4.50 కోట్లు మంజూరుకు కృషి చేసి ప్రజల అభివృద్ధి అధికారుల దృష్టికి తీసుకెళ్లి తెచ్చిన సత్యవేడు నియోజకవర్గం ఎమ్మెల్యే ఆదిమూలం






వరదయ్యపాలెం మే 9(శ్రీ చక్ర)ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వెల్లడి,చేనేత కార్మికులకు సబ్సిడీ మరమగ్గాల, పరికరాలు పంపిణీఅరుణా నది పై పాలమంగళం వద్ద వంతెన నిర్మాణానికి రూ.4.50 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు.ఆదివారం నారాయణవనం మండలం పాలమంగళంలో చేనేత కార్మికులకు 90 సబ్సిడీతో 29 మందికి రెండవ విడతలో మరమగ్గాలు, పరికరాలను ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతులు మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించడం ద్వారా ప్రభుత్వం చేయూతనందిస్తుందన్నారు.అలాగే పాలమంగళం వద్ద అరుణా నది పై వంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ.4.50 కోట్లు విడుదల చేసిందని, త్వరలో టెండర్లు ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదిమూలం కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్, చేనేత జవలీ శాఖ ఏడి, డిప్యూటీ ఎంపీడీవో, మాజీ వైస్ ఎంపీపీ టి సుబ్రమణ్యం, తెలుగుదేశం పార్టీ నాయకులు బిఎం నరేష్, సోమశేఖర్, అచ్చుకట్ల హరి మాణిక్యం రెడ్డి, గోవింద శెట్టి, ఊరప్ప బాలమురుగన్, ఇంకా నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## జనాభా లెక్కల సేకరణ ప్రారంభం.., గృహ జనన ప్రక్రియను పరిశీలిస్తున్న తహసిల్దార్ కటారి. జయ జయ రావు..,



కోట :మే 9 (శ్రీ చక్ర):మొదటి దశలో మే 1 నుండి 30వ తేదీ వరకు నిర్వహించే గృహ గణన నమోదు ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి సమర్థవంతంగా రెవిన్యూ అధికారులు గృహ గణన ప్రక్రియ ను సమర్థవంతంగా పూర్తి చేస్తున్నారు.ఈ సందర్భంగా శని వారం కోట మండలం లోని గూడలి పంచాయతీ లో కోట తహసీల్దార్ కటారి జయ జయ రావు ఆధ్వర్యంలో 2027 జనాభా లెక్కల సేకరణలో విధివిధానాలపై ఎన్నికల నిర్వహణ మాదిరిగానే జనాభా లెక్కల సేకరణకు అత్యంత ప్రాధాన్యత ఉందని తహసీల్దార్ కే.జేజేరావుపేర్కొన్నారు .ప్రభుత్వాలు భవిష్యత్తులో అమలు చేసే అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు బడ్జెట్ కేటాయింపులు ఈ గణాంకాలపై ఆధారపడి ఉంటాయని తెలిపారు.అందువల్ల గణాంకాల సేకరణలో ఎటువంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా అధికారులు అత్యంత జాగ్రత్తగా పనిచేయాలని ఆదేశించారు.జనాభా లెక్కల సేకరణ ప్రక్రియ రెండు దశల్లో జరుగుతుందని ఆయన వివరించారు.మొదటి దశలో హౌస్ లిస్టింగ్ అండ్ హౌసింగ్ సెన్సస్ (హెచ్ఎల్ఓ), రెండవ దశలో జనగణన నిర్వహించబడుతుందని చెప్పారు.మొదటి దశలో భాగంగా గృహ గణన నమోదు ప్రక్రియ మే 1 నుండి మే 30 వరకు జరుగుతుందని తెలిపారు. గుర్తించిన ప్రతి గృహానికి ప్రత్యేక నంబర్ కేటాయించి,ఆ గృహంలోనివసించేసభ్యులవివరాలునమోదు చేయబడతాయని పేర్కొన్నారు. గృహ గణనలో భాగంగా గృహ మౌలిక సదుపాయాలు, గృహోపకరణాలు, ఫోన్లు, ఇంటర్నెట్,వాహనాలు,గోడలు, ఫ్లోరింగ్,త్రాగునీటి వినియోగం, మరుగుదొడ్ల వాడకం తదితర మొత్తం 34 అంశాలపై వివరాలు సేకరించబడతాయని తెలిపారు. ఈ ప్రక్రియను మొట్టమొదటి సారిగా డిజిటల్ విధానంలో చేపట్టడం జరుగుతుందని చెప్పారు. ఏప్రిల్ 16 నుండి 30 వరకు హెచ్ఎల్ఓ మొబైల్ యాప్ ద్వారా ప్రజలు తమ వ్యక్తిగత వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లు బాధ్యతాయుతంగా ప్రత్యేక శ్రద్ధతో విధులు నిర్వహించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ సుబ్రహ్మణ్యం ఉన్నారు.

## అమరావతికి మ్యారియట్ హోటల్స్

అమరావతి, మే 9, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ప్రాజెక్ట్ ప్రారంభమైంది. అమరావతిలోని లింగయ్యపాలెం గ్రామంలో సుమారు రూ. 200 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 'కోర్ట్‌యార్డ్ బై మ్యారియట్' హోటల్ ప్రాజెక్ట్‌కు ఘనంగా భూమిపూజ నిర్వహించారు. సదరన్ గ్లోబ్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ ఆధ్వర్యంలో ఈ ఫోర్ స్టార్ డీలక్స్ హోటల్‌ను నిర్మించనున్నారు. సుమారు 2 ఎకరాల విస్తీర్ణంలో రెండు టవర్లుగా ఈ హోటల్‌ను నిర్మించనున్నారు. ప్రతి టవర్‌లో 10 అంతస్తులు ఉండనున్నాయి.మొత్తం 176 లగ్జరీ గదులు మరియు రెసిడెన్సీలు ఉంటాయి. స్విమ్మింగ్ పూల్, ఆధునిక జిమ్, బార్, మరియు ఆల్‌డే డైనింగ్ సౌకర్యాలు ఉండనున్నాయి. ఏకకాలంలో 2 వేల నుంచి 3 వేల మంది కూర్చునే సామర్థ్యంతో భారీ బ్యాంకెట్ హాల్‌ను కన్వెన్షన్లు మరియు ఈవెంట్స్ కోసం నిర్మిస్తున్నారు. మరో 6 నెలల్లో ఈ హోటల్ నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో ప్రారంభం కానున్నాయి. రెండున్నరేళ్లలో నిర్మాణాన్ని పూర్తి చేసి, 2029 నాటికి హోటల్ కార్యకలాపాలను ప్రారంభించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు సదరన్ గ్లోబ్ హోటల్స్ ప్రతినిధులు వెల్లడించారు.ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా సుమారు 600 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ప్రతినిధి కృష్ణమోహన్ ఆలపాటి మాట్లాడుతూ.. అమరావతి అభివృద్ధి వేగవంతం కావడంతో అంతర్జాతీయ హోటల్ బ్రాండ్లకు ఇక్కడ గొప్ప అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇప్పటికే క్వాంటమ్ వ్యాలీ వంటి పెద్ద సంస్థలు అమరావతికి వస్తుండటంతో పెట్టుబడులపై ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ సింగిల్ విండో విధానం వల్ల అనుమతులు సులభంగా లభిస్తున్నాయని, ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందుతోందని ఆయన కొనియాడారు. రాజధాని ప్రాంతంలో ఇటువంటి లగ్జరీ హోటళ్ల రాకతో అమరావతి ముఖచిత్రం గ్లోబల్ సిటీగా మారనుంది.

## మిస్సింగ్ మహిళ ఘటన విషాదాంతం

నందిగామ,ఎన్టీఆర్ జిల్లా నందిగామలో గత నెల 22వ తేదీన పుట్టింటికి వెళ్లిన మహిళ అదృశ్యమైన ఘటన విషాదాంతమైంది. ఈ కేసులో కాలువలో మహిళ మృతదేహం లభ్యమవడంతో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.పోలీసుల వివరాల ప్రకారం.. నాగలక్ష్మి అనే మహిళ తన భర్త నరసింహారావుతో కలిసి నివసిస్తోంది. ఆమెకు ఇది రెండో వివాహం అని తెలిసింది. ఈ నెల 22న పుట్టింటికి వెళ్లిన నాగలక్ష్మి తిరిగి రాకపోవడంతో భర్త నరసింహారావు 24వ తేదీన పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తు కొనసాగుతున్న సమయంలో శ్రీశైలం సమీపంలోని ఈగలపెంట పోలీస్ స్టేషన్ పరిధిలోని కాలువలో ఓ మహిళ మృతదేహం లభ్యమైంది. అనంతరం ఆ మృతదేహం నాగలక్ష్మిదేనని పోలీసులు గుర్తించారు.కేసు విచారణలో నాగలక్ష్మికి రెండో పెళ్లికి ముందు ఆమె బావ గోవిందయ్యతో పరిచయం ఉన్నట్లుపోలీసులు గుర్తించినట్లు సమాచారం. అత్తగారి ఇంటి నుంచి పుట్టింటికి వెళ్లిన సమయంలో నాగలక్ష్మి, గోవిందయ్య మధ్య మాట్లాడుకునే సందర్భంలోగొడవ జరిగినట్లు పోలీసులు నిర్ధారించారు.ఈ గొడవలో గోవిందయ్యనాగలక్ష్మితలపైదాడి చేసి అనంతరం కాలువలో పడేసినట్లు విచారణలో వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులుకేసునమోదుగోవిందయ్యను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.


## తెలుగుదేశం పార్టీ సుపరిపాలనలో సాగునీటి వనరుల అభివృద్ధికి మహర్దశ

మైదుకూరు, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో మైదుకూరు నియోజకవర్గం లోని తెలుగుగంగ, కేసీ కాలువతో పాటు చిన్ననీటిపారుదల శాఖ పరిధిలో రూ.3 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. అభివృద్ధిలో భాగంగా నియోజకవర్గంలో ఆయకట్టుకు అనుగుణంగా నిధుల కేటాయింపునకు ప్రభుత్వం అనుమతి తెలిపింది.ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలుగు గంగ, కేసీ కాలువ, చిన్ననీటిపారుదల శాఖ అధికారులతో చర్చించి ఆయకట్టు పరిధిలో చేపట్టాల్సిన పనులకు సంబంధించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు.తెలుగుగంగ పరిధిలో 11 పనులకు రూ.136.25 లక్షలు, కేసీ కాలువ పరిధిలో 15 పనులకు రూ.89.95 లక్షలు, చిన్ననీటిపారుదల శాఖ పరిధిలో మైదుకూరు ఎర్రచెరువుతో పాటు బ్రహ్మంగారి రూ.73.80 లక్షలు ఖర్చు చేయనున్నారు.కేసీ కాలువ ఆయకట్టుకు మంజూరైన నిధులకు సంబంధించి రూ.10 లక్షలలోపు పనులను సాగునీటి వినియోగదారుల సంఘాలతో, రూ.10 లక్షలు పైబడితే టెండర్ ప్రక్రియ ద్వారా చేపట్టనున్నట్లు డీఈఈ పుల్లయ్య తెలిపారు.

## టీటీడీ ఆగస్టు నెల దర్శన కోటా విడుదల వివరాలు

కడప , ఆగస్టు నెలకు సంబంధించి టీటీడీ విడుదల చేయు వివిధ దర్శనాల, గదుల కోటా వివరా లను టీటీడీ ప్రజా సంబంధాల ముఖ్య అధికారి విడుదల చేసిన వాటిలో ఈ విధంగా ఉన్నాయి.తిరుమల శ్రీవారి ఆర్జిత సేవా టికెట్ల( సుప్రభాతం, తోమాల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవ) కు సంబంధించిన కోటాను మే 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.ఈ సేవా టికెట్ల ఎలక్ట్రానిక్ డిప్ కోసం 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు.ఈ టికెట్లు పొందిన వారు 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లించిన వారికి టికెట్లు మంజూరవుతాయి.21న ఆర్జిత సేవా టికెట్ల విడుదలకల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవ టికెట్లను 21న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేయనుంది. అదే విధంగా వార్షిక పవిత్రోత్సవాల (23-08-26 నుండి 25-08-26) టికెట్లను కూడా మే 21 ఉదయం 10గం. ఆన్లైన్ లో విడుదల చేయనున్నారు.వర్చువల్ సేవల కోటా విడుదలవర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన కోటాను 21న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.23న అంగ ప్రదక్షిణ టోకెన్లు విడుదలఅంగ ప్రదక్షిణ టోకెన్ల కోటాను 23న ఉదయం 10 గంటలకు విడుదల చేయనున్నారు.శ్రీవాణి దర్శన కోటా విడుదలశ్రీవాణి ట్రస్టు దర్శన టికెట్ల కోటాను 23న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నారు.వృద్ధులు, దివ్యాంగుల దర్శన కోటా?వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను 23న మధ్యాహ్నం 3 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.25న ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటా విడుదలప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను 25న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.

# పంచాయితీ ఎన్నికలకు అంతా సిద్ధం




విజయవాడ, మే 9,స్థానిక సంస్థల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. అమరావతిలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు ఇదే విషయాన్ని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామపంచాయతీలతోపాటు మున్సిపాలిటీలు, నగర పంచాయతీలు, నగరపాలక సంస్థలకు సంబంధించిన పదవీకాలం ముగిసింది. ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. ఆరు నెలల్లోపు స్థానిక సంస్థల ఎన్నికలకు నిర్వహించాలన్నది ఒక నిబంధన. ఇప్పుడు సీఎం చంద్రబాబు తాజా ప్రకటనతో ప్రభుత్వం వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తి చేయాలని చూస్తున్నట్లు అర్థం అవుతోంది. స్థానిక సంస్థలకు పాలకవర్గాలు వస్తేనే ఆర్థిక సంఘం నిధులు విడుదల అయ్యే అవకాశం ఉంది. అందుకే ప్రభుత్వం వాటి ఎన్నికల నిర్వహణపై ప్రత్యేకంగా ఫోకస్ చేసినట్లు అర్థమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 13 వేలకు పైగా పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. వాటికి సంబంధించి సర్పంచుల పదవీకాలం ఏప్రిల్ 2 తో ముగిసింది. దీంతో సర్పంచులు మాజీలు అయ్యారు. వారి స్థానంలో పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించింది ప్రభుత్వం. అయితే పాలకవర్గాలు లేకపోవడంతో ఆర్థిక సంఘం నిధులకు బ్రేక్ పడే అవకాశం ఉంది. ఇప్పటికే 16వ ఆర్థిక సంఘం సమయం ప్రారంభం అయింది. దాదాపు 15 వేల కోట్ల రూపాయల వరకు ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యే ఛాన్స్ కనిపిస్తోంది. పంచాయితీలకు పాలకవర్గాలు ఉంటేనే ఈ నిధులు మంజూరయ్యేవి. అందుకే వీలైనంత త్వరగా పంచాయతీ ఎన్నికలను పూర్తి చేసి 16వ ఆర్థిక సంఘం నిధులతో.. పెద్ద ఎత్తున అభివృద్ధి చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా 12 కార్పొరేషన్ల తో పాటు 123 మున్సిపాలిటీలు/ నగర పంచాయతీలు ఉన్నాయి. వీటికి సంబంధించి పదవీకాలం మార్చి 17 తో ముగిసింది. ప్రస్తుతం ఆర్డీవో స్థాయి అధికారులు ప్రత్యేక అధికారులుగా ఉన్నారు. అయితే పాలకవర్గాలు లేకపోవడంతో పట్టణాల్లో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయి. అందుకే ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం మొగ్గు చూపుతోంది. వార్డుల విభజనకు సంబంధించిన ప్రక్రియ కూడా జరుగుతోంది. ఇక మండల పరిషత్ తో పాటు జిల్లా పరిషత్ ఎన్నికలకు సంబంధించిన గడువు జూన్ వరకు ఉంది. మండల పరిషత్ అధ్యక్షులతోపాటు జిల్లా పరిషత్ అధ్యక్షుల పదవీకాలం జూన్ తో ముగియనుంది. గ్రామీణ ప్రాంతాల్లో జిల్లా పరిషత్ కీలక పాత్ర పోషిస్తూ వస్తోంది. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన బాధ్యత జిల్లా పరిషత్ లది. అందుకే వీటి ఎన్నిక సైతం వీలైనంత త్వరగా పూర్తి చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై అనేక రకాల పిటిషన్లు కోర్టుల్లో దాఖలు అయ్యాయి. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అభ్యంతరాలు ఉన్నాయి. అయితే బీసీ గణన తర్వాత రిజర్వేషన్లపై స్పష్టత వస్తుందని ప్రభుత్వం చెప్పింది. అయితే ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే మాత్రం వేసవి తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే ఛాన్స్ కనిపిస్తోంది.

# కడపలో టిప్పు సుల్తాన్ విగ్రహ వివాదం

కడప, మే 9, కడప నగరంలోని ఆల్మాస్ పేట సర్కిల్ పేరు మార్పు వ్యవహారం శనివారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ సర్కిల్‌ను టిప్పు సుల్తాన్ సర్కిల్ గా మార్చాలని ఒక వర్గం ప్రయత్నించగా, దానిని మరో వర్గం తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ వివాదంతో ఆల్మాస్ పేట ప్రాంతం ఒక్కసారిగా రణరంగంగా మారింది. టిప్పు సుల్తాన్ పేరు పెట్టడాన్ని వ్యతిరేకిస్తున్న వారు, దానిని హనుమాన్ సర్కిల్ గా మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు, టిప్పు సుల్తాన్ పేరునే కొనసాగించాలని మరికొందరు పట్టుబడుతున్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య మాటామాటా పెరిగి తోపులాటలు జరగడంతో స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. ఒకరిపై ఒకరు నినాదాలు చేసుకుంటూ ముందుకు దూసుకెళ్లే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్తత దాడుల స్థాయికి చేరింది. సమాచారం అందిన వెంటనే జిల్లా పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలను ఆల్మాస్ పేట సర్కిల్ వద్ద మోహరించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టే ప్రయత్నం చేశారు. నిరసనకారులను అదుపులోకి తీసుకుని శాంతిభద్రతలను కాపాడటానికి పోలీసులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ప్రస్తుతం అక్కడ పరిస్థితి అదుపులోనే ఉన్నప్పటికీ, ముందస్తు జాగ్రత్తగా పోలీసులు పికెటింగ్‌ను కొనసాగిస్తున్నారు.ఈ వివాదంపై రాజకీయ ప్రకంపనలు కూడా మొదలయ్యాయి. భారతీయ జనతా పార్టీ (ఏఖ) , ఇతర హిందూ సంఘాలు టిప్పు సుల్తాన్ పేరు పెట్టడాన్ని మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్నాయి. టిప్పు సుల్తాన్ హిందూ వ్యతిరేక పాలకుడని, అటువంటి వ్యక్తి పేరును ప్రజా ప్రదేశాలకు పెట్టడం సరికాదని వారు వాదిస్తున్నారు. మరోవైపు, టిప్పు సుల్తాన్ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన దేశభక్తుడని ఆయన మద్దతుదారులు పేర్కొంటున్నారు. ఈ మతపరమైన, రాజకీయ వివాదం కోసమే కొందరు కావాలని ఇటువంటి వివాదాలను తెరపైకి తెస్తున్నారని సామాజిక కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. శాంతియుత వాతావరణం నెలకొనేలా ఇరువర్గాల పెద్దలతో చర్చలు జరిపి, త్వరలోనే ఒక పరిష్కారానికి రావాలని అధికారులు ప్రయత్నిస్తున్నారు. ప్రజలు ఎటువంటి రెచ్చగొట్టే పోస్టులను నమ్మవద్దని, శాంతిని కాపాడాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ఆదాయంలో విశాఖ రికార్డ్...

విశాఖపట్టణం, మే 9, రాష్ట్ర ఆర్థిక రాజధానిగా విశాఖపట్నం సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. రూ. 1,61,009 కోట్ల జీడీపీతో విశాఖ సత్తా చాటింది. గురువారం నుంచి జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో ఈ మేరకు ప్రభుత్వం నివేదిక విడుదల చేసింది. ఇందులో పలు ఆసక్తికర అంశాలు ఉన్నాయి. రాష్ట్రఆర్థికాభివృద్ధి, జిల్లా స్థాయి పురోగతి, డేటా ఆధారిత పరిపాలన, స్వర్ణ ఆంధ్ర – 2047 దార్శనికత అమలుకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్షించారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని సీఎం వెల్లడించారు. స్వర్ణ ఆంధ్ర – 2047 విజన్ కింద రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించింది. 2047 నాటికి రాష్ట్ర జీఎస్డీపీని రూ. 308 లక్షల కోట్లకు, తలసరి ఆదాయాన్ని రూ.55 లక్షలకు చేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం సమగ్ర ప్రణాళికను అమలు చేస్తోంది. ఈ లక్ష్యాల సాధనకు మార్గదర్శకంగా "పది సూత్రాలు" మిషన్ ఫ్రేమ్‌వర్కును అమలులోకి తీసుకువచ్చారు. అభివృద్ధి పురోగతిని నిరంతరం కొలిచేందుకు 651 కీలక పనితీరు సూచికలతో కూడిన సమగ్ర డ్యాష్‌బోర్డును రూపొందించారు. ఇందులో 232 ఆర్థిక సూచికలు, 304 పాలన సూచికలు, 115 సామాజిక?సుస్థిరాభివృద్ధి లక్ష్యాలకు సంబంధించిన సూచికలు ఉన్నాయి. జిల్లా, నియోజకవర్గం, మండల స్థాయిల వరకు నెలవారీ పనితీరు నివేదికలను ప్రవేశపెట్టి, అభివృద్ధి ఫలితాలను క్రమబద్ధంగా పర్యవేక్షించే వ్యవస్థను ప్రభుత్వం అమలు చేస్తోంది. ఇక సదస్సులో 2025?26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం రూ.17.62 లక్షల కోట్ల జీఎస్డీపీతో 10.75% వృద్ధిని నమోదు చేసిందని వెల్లడించారు. దేశ సగటుతో పోలిస్తే ఇది గణనీయమైన పురోగతిగా పేర్కొన్నారు. వ్యవసాయ, అనుబంధ రంగం 7.83% వృద్ధిని నమోదు చేయగా, చేపల పెంపకం రంగం 19.07% వృద్ధితో అత్యుత్తమ పనితీరు కనబరిచింది. నిర్మాణ రంగం 13.05%, కమ్యూనికేషన్స్ రంగం 17.05%, బ్యాంకింగ్ ఢ భీమా రంగం 15.45% వృద్ధిని సాధించాయి. పరిశ్రమల రంగం మొత్తం మీద 9.53%, సేవల రంగం 12.94% వృద్ధిని నమోదు చేశాయి. ఈ పురోగతి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని సూచిస్తున్నదని అధికారులు వివరించారు. మరోవైపు జిల్లాల వారీగా పరిశీలిస్తే, బాపట్ల జిల్లా 19.19% వృద్ధితో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచింది. విశాఖపట్నం జిల్లా రూ.1,61,009 కోట్ల జీడీపీతో రాష్ట్ర ఆర్థిక కేంద్రంగా నిలిచింది. తలసరి ఆదాయంలో కూడా రూ.6.58 లక్షలతో మొదటి స్థానాన్ని దక్కించుకుంది. ఎన్టీఆర్, కృష్ణా, తిరుపతి, ఏలూరు జిల్లాలు కూడా మంచి ఆర్థిక పురోగతిని నమోదు చేశాయి. మరోవైపు, అన్నమయ్య జిల్లా మైనస్ 1.35% ప్రతికూల వృద్ధిని నమోదు చేసింది. దీంతో ఆ జిల్లాపై ప్రత్యేకంగా చర్చ జరిగింది. పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో తక్కువ తలసరి ఆదాయం నమోదవడం ప్రాంతీయ అసమానతలను సూచిస్తున్నదని అభిప్రాయం వ్యక్తమైంది.. మరో 3 పార్టీల మద్దతు ఇదే సమయంలో 2026?27 సంవత్సరానికి మరింత ప్రతిష్టాత్మక లక్ష్యాలను నిర్దేశించారు. జీఎస్డీపీని రూ.20.36 లక్షల కోట్లకు పెంచి 15.53% వృద్ధి సాధించాలన్నది ప్రధాన లక్ష్యం. వ్యవసాయ, అనుబంధ రంగం 14.04%, పరిశ్రమల రంగం 17.47%, సేవల రంగం 15.80% వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉపరంగాల వారీగా చూస్తే, చేపల పెంపకం రంగానికి 20.66%, నిర్మాణ రంగానికి 20.5%, మైనింగ్‌కు 18%, తయారీ రంగానికి 15.5%, వాణిజ్యం?హోటళ్లు?రెస్టారెంట్లకు 16.5%, బ్యాంకింగ్, బీమా రంగాలకు16% వృద్ధి లక్ష్యాలను నిర్ణయించారు. తలసరి ఆదాయాన్ని రూ.2,94,507 నుంచి రూ. 3,39,404కు పెంచి 15.24% వృద్ధిని సాధించాలన్నది మరో కీలక లక్ష్యంగా పేర్కొన్నారు. 2025?26లో నమోదైన 10.75% జీఎస్డీపీ వృద్ధి రాష్ట్రానికి బలమైన ఆర్థిక పునాదిని అందించగా, 2026?27లో 15.53% వృద్ధి లక్ష్యం సాధించదగినదిగా సదస్సు విశ్వాసం వ్యక్తం చేసింది. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నెలవారీ పనితీరు ట్రాకింగ్, విలువ జోడింపు, ంఎ ఆధారిత పరిపాలన, కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాలు, డేటా ఆధారిత నిర్ణయ వ్యవస్థలు కలిసి స్వర్ణ ఆంధ్ర – 2047 దిశగా రాష్ట్రాన్ని స్థిరమైన, సమగ్ర, వేగవంతమైన అభివృద్ధి మార్గంలో ముందుకు నడిపిస్తున్నాయని సదస్సు స్పష్టం చేసింది.

## కుంకీ ఏనుగులకు ఆధార్‌లా ఓ గుర్తింపు కార్డు

తిరుపతి, మే 9,ఏపీ ప్రభుత్వం గతేడాది కర్ణాటక నుంచి కుంకీ ఏనుగుల్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఆ ఏనుగులు ప్రస్తుతం చిత్తూరు జిల్లాలోని పలమనేరు కౌండిన్య ఎలిఫెంట్ శాంక్చువరీలో ఉన్నాయి. అయితే ఈ ఏనుగులకు రెండు రోజుల క్రితం డీఎన్ఏ టెస్టులు నిర్వహించారు. బ్లడ్ శాంపిల్స్ సేకరించి డెహ్రాడూన్ పంపారు. ఆ టెస్ట్ రిజల్ట్ వచ్చిన తర్వాత ఏనుగులకు ఆధార్ కార్డులా ఓ గుర్తింపు కార్డును తగిలించనున్నారు సాధారణంగా మనుషులకు ఆధార్ కార్డులు ఉంటాయి.. ఎక్కడైనా ఏనుగులకు ఆధార్ కార్డులు ఉండటం చూశారా. ఏపీలో మాత్రం ఏనుగులకు ఆధార్ కార్డులు రాబోతున్నాయి.. అది కూడా ఆరు గజరాజులకు మాత్రమే. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్ని గమనించి అటవీశాఖ అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. చిత్తూరు జిల్లాలోని పలమనేరు కౌండిన్య ఎలిఫెంట్ శాంక్చువరీలో కుంకీ ఏనుగులు ఉన్నాయి.. వీటికి అధికారులు డీఎన్ఏ పరీక్షలు చేయించారు. ఈ ఏనుగుల నుంచి రెండు రోజుల క్రితం రక్త నమూనాలను సేకరించి డెహ్రాడూన్ వైల్డ్‌లైఫ్ ఇనిస్టిట్యూట్‌కు పంపారు.ఏనుగుల సంరక్షణ, పరిరక్షణ, శాస్త్రీయ అధ్యయనాల నిమిత్తం అధికారులు ఈ డీఎన్ఏ పరీక్షలు చేయించి ఆధార్ కార్డులా ఉండేట్లు ఓ గుర్తింపు కార్డును ఏనుగుకు తగిలించనున్నారు. డెహ్రాడూన్ వైల్డ్‌లైఫ్ ఇనిస్టిట్యూట్ నుంచి టెస్టుల ఫలితాలు రాగానే ఆ వివరాలతో ఏనుగుకు ఒక గుర్తింపు కార్డును జారీ చేస్తారు. ఈ కుంకీ ఏనుగులకు ఇది ఆధార్ కార్డులా ఉపయోగపడుతుందని చెబుతున్నారు. ఈ వివరాలతో రాబోయే రోజుల్లో ఏనుగులకు జన్యుపరమైన సమస్యలకు వైద్యంతో పాటు వాటి ఆరోగ్యాన్ని అంచనా వేయవచ్చు అంటున్నారు. భవిష్యత్తు అవసరాలని గమనించి గజరాజులకు సంబంధించిన సమగ్ర వివరాల కోసం డీఎన్ఏ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చిత్తూరు జిల్లా అటవీశాఖ అధికారులు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి అక్కడి నుంచి కుంకీ ఏనుగుల్ని రప్పించిన విషయం తెలిసిందే. అభిమన్యు, కృష్ణ, దేవ, జయంత్, రంజన్, వినయ్ అనే ఆరు కుంకీ గజరాజుల్ని తీసుకొచ్చి చిత్తూరు జిల్లా పలమనేరు క్యాంపులో ఉంచారు. ఈ కుంకీ ఏనుగుల ద్వారా అడవిలోని ఏనుగులు గ్రామాల మీదకు రాకుండా మళ్లించడానికి శిక్షణ ఇచ్చారు. రెండుసార్లు ఏనుగులు గ్రామాల మీదకు రాకుండా అటవీ ప్రాంతంవైపు మళ్లించే ప్రక్రియను విజయవంతం చేశారు. కర్ణాటక నుంచి ఏపీకి కుంకీ ఏనుగుల్ని తీసుకురావడానికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అక్కడి ప్రభుత్వ పెద్దలతో చర్చించారు. గతేడాది కుంకీ ఏనుగుల్ని కర్ణాటక నుంచి ఏపీకి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే.

## యూత్ టార్గెట్ గా మహానాడు

నెల్లూరు, మే 9,తెలుగుదేశం పార్టీ పసుపు పండుగ ఈనెల ఆఖరిలో జరగనుంది. దీనికి సంబంధించి ఏర్పాట్లు కూడా వడివడిగా సాగుతున్నాయి. ఈ సారి ఉత్తరాంధ్రకు ప్రాధాన్యం ఇస్తూ.. శ్రీకాకుళం జిల్లాలో మహానాడు నిర్వహించాలన్నది టిడిపి ప్రధాన ఉద్దేశం. ఈ క్రమంలో ఇప్పటికే ఏర్పాట్లు కూడా వడివడిగా సాగుతున్నాయి. అయితే ఈ మహానాడుకు చాలా ప్రత్యేకత ఉంది. టిడిపిలో ఇప్పటివరకు జరిగిన మహానాడులు వేరు. ఇప్పుడు జరుగుతున్న మహానాడు వేరు అనేది పార్టీలో నాయకులు చెబుతున్నారు. ఈ దఫా యువనాయకత్వానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. మహానాడులో ఈసారి మొత్తం నారా లోకేష్ ప్రభావం కనిపిస్తుందని అదేవిధంగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన యువనాయకత్వానికి ఎక్కువ అవకాశం కల్పిస్తారని ప్రచారం జరుగుతోంది. అదేవిధంగా ఈసారి విధానపరమైన నిర్ణయాలు పార్టీ పరంగా భవిష్యత్తు వ్యవహారాలు వంటి అంశాల్లో కీలకమైన అంశాలను నారా లోకేష్ నేతృత్వంలోని కమిటీ కి అప్ప చెబుతారని సమాచారం. ముఖ్యంగా.. పార్టీ భవిష్యత్తు వ్యూహాలు ఈ దఫా యువతను టార్గెట్గా చేసుకొని ఉంటాయని కూడా అంటున్నారు. అయితే ఇవన్నీ పర్యవేక్షించేందుకు, పరిశీలించేందుకు లోకేష్ నేతృత్వంలో మహానాడు వేదికగా ఒక కమిటీ ఏర్పాటు అవుతుందని కూడా సమాచారం. అదేవిధంగా ఈ దఫా మహానాడులో యువత ఎక్కువగా ప్రసంగించేలా వారికి ఎక్కువ ప్రాధాన్యం ఉండేలా కూడా వ్యవహరిస్తున్నారన్నది పార్టీలో జరుగుతున్న చర్చ. భవిష్యత్తు అంతా యువనాయకత్వానిదే కాబట్టి ఈసారి మార్గదర్శకానికి మాత్రమే సీనియర్లు పరిమితం కానున్నారు. యువతకు ఎక్కువ అవకాశం కల్పించడం ద్వారా వారి ఆలోచనలను పంచుకునేందుకు అవకాశం కల్పించనున్నారు.ఇది రాష్ట్ర వ్యాప్తంగా ప్రభావం చూపించాలి టిడిపి లక్ష్యంగా కనిపిస్తుంది. ఈ క్రమంలోనే పార్టీ పరంగా ఎలా ఉన్నప్పటికీ యువతకు మెజారిటీ అవకాశాలు కల్పించాలని మహానాడు నిర్దేశిస్తున్నట్టుగా కనిపిస్తోంది. ఏం జరుగుతుందనేది చూడాలి. ప్రస్తుతానికైతే మహానాడు వేదికగా యువతకు ప్రాధాన్యం ఇచ్చే దిశగా అడుగులు పడుతున్నాయి. ఆమేరకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. వచ్చే ఎన్నికల నాటికి యువతకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని నిర్ణయించుకున్న దరిమిలా.. ఈ మేరకు మహానాడుతోనే శ్రీకారం చుట్టనున్నారని సీనియర్‌లు చెబుతున్నారు.

## రూ.2,200 కోట్లతో రాయల్ ఎన్‌ఫీల్డ్ మెగా ప్లాంట్!

విజయవాడ, మే 9, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైంది. ఐకానిక్ మోటార్‌సైకిల్ బ్రాండ్ రాయల్ ఎన్‌ఫీల్డ్, తన భారీ మెగా ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. సుమారు రూ. 2,200 కోట్ల పెట్టుబడితో తిరుపతి జిల్లా సత్యవేడులో ఈ తయారీ కేంద్రాన్ని నెలకొల్పుతున్నారు. 1901లో సంస్థ ప్రారంభమైన తర్వాత, తమిళనాడు వెలుపల ఇంతటి భారీ స్థాయిలో ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం ఇదే మొదటిసారి కావడం విశేషం.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి ఈ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్లాంట్ ద్వారా కేవలం మోటార్‌సైకిళ్ల తయారీ మాత్రమే కాకుండా, ఒక భారీ వెండర్ పార్క్ కూడా అభివృద్ధి చెందనుంది. దీనివల్ల రాయల్ ఎన్‌ఫీల్డ్‌కు విడిభాగాలు సరఫరా చేసే అనుబంధ సంస్థలు కూడా ఆంధ్రప్రదేశ్‌కు తరలి రానున్నాయి. ఇది సత్యవేడును ప్రపంచ స్థాయి ఆటోమొబైల్ క్లస్టర్‌గా మార్చనుందిఈ ప్లాంట్ ప్రారంభం కావడంతో రాయల్ ఎన్‌ఫీల్డ్ వార్షిక ఉత్పత్తి సామర్థ్యం దాదాపు 9 లక్షల యూనిట్లు పెరగనుంది. దీంతో దేశీయ మార్కెట్‌తో పాటు అంతర్జాతీయ ఎగుమతులలో కూడా సంస్థ మరింత దూసుకెళ్లే అవకాశం కనిపిస్తోంది. ప్రాజెక్టు కోసం సత్యవేడు మండలంలోని వన్నెలూరు గ్రామంలో 233.76 ఎకరాలు, రాళ్ళకుప్పం గ్రామంలో 42.38 ఎకరాలు కలిపి మొత్తం 267 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. ఈ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 5 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.మొదటి దశలో ప్రధాన తయారీ యూనిట్‌తో పాటు ప్రత్యేక వెండర్ పార్క్‌ను కూడా అభివృద్ధి చేయాలని ప్రణాళిక రూపొందించారు. దీనివల్ల రాయల్ ఎన్‌ఫీల్డ్‌కు అనుబంధంగా ఉన్న సరఫరాదారులు, భాగాల తయారీ సంస్థలు కూడా ఏపీకి తరలివచ్చే అవకాశముంది. దీని ఫలితంగా సత్యవేడు ప్రాంతం భవిష్యత్తులో ప్రపంచ స్థాయి ఆటోమొబైల్ తయారీ క్లస్టర్‌గా రూపుదిద్దుకునే అవకాశం ఉందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ప్రాజెక్టు తొలి దశను 2029 నాటికి, రెండో దశను 2032 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీర్ఘకాలిక పారిశ్రామిక వ్యూహంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు ఇది కీలక ఫలితంగా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ విస్తరణతో రాయల్ ఎన్‌ఫీల్డ్ తన దేశీయ మార్కెట్‌తో పాటు అంతర్జాతీయ ఎగుమతులను కూడా గణనీయంగా పెంచుకోనుంది."రాయల్ ఎన్‌ఫీల్డ్ వంటి గ్లోబల్ బ్రాండ్ ఏపీని ఎంచుకోవడం రాష్ట్ర వ్యాపార అనుకూల వాతావరణానికి నిదర్శనం. ఇది రాష్ట్రాన్ని అడ్వాన్స్‌డ్ మానుఫ్యాక్చరింగ్ హబ్‌గా తీర్చిదిద్దుతుంది" అని ఐటీ, పారిశ్రామిక శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు.దక్షిణ ఆంధ్రప్రదేశ్‌ను పారిశ్రామికంగా మరో మెట్టు ఎక్కించే ఈ ప్రాజెక్టు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలవనుంది. కియా మోటార్స్ తర్వాత ఆటోమొబైల్ రంగంలో ఏపీ సాధించిన మరో అతిపెద్ద విజయం ఇది. సత్యవేడు కేంద్రంగా రాయల్ ఎన్‌ఫీల్డ్ చేసే ప్రయాణం ఏపీ పారిశ్రామిక భవిష్యత్తును సరికొత్త శిఖరాలకు చేరుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు

## పిఠాపురం నుంచే బాబు స్టార్ట్...

### తమ్ముళ్లకు వార్నింగ్

కాకినాడ, మే 9, పర్సనల్ ఎజెండాలు వద్దు. మీ అభిప్రాయాలు పార్టీ మీద నెట్టొద్దు. కూటమి ముఖ్యం. పార్టీకే ప్రాధాన్యం. ఇది అర్థం చేసుకుంటే బెటర్. లేకపోతే సీరియస్ యాక్షన్ ఉంటుంది. ఇక మీ ఇష్టమంటూ లీడర్లకు, క్యాడర్‌కు ఎన్నోసార్లు క్లియర్ కట్ ఇండికేషన్ ఇస్తూ వచ్చారు సీఎం చంద్రబాబు. పై స్థాయిలో పవన్‌తో తనకు మంచి రిలేషన్ ఉంది..కలిసే ఉంటాం..కలిసే నడుస్తాం ఫిక్స్ అయిపోండని కూడా చెప్పేశారు. ఎక్కడా ఎలాంటి తేడాలు రావడానికి వీల్లేదని పలుసార్లు హెచ్చరించారు కూడా. కొందరు నేతల తీరుతో కూటమి డిస్ట్రబ్ అయ్యే పరిస్థితి వస్తే ఊరుకునేది లేదని చెప్పిన చంద్రబాబు..అన్నంత పని చేశారు.ఏకంగా పార్టీకి లాయలిస్ట్‌గా, సిన్సియర్ కార్యకర్తగా పేరున్న వర్మను పిఠాపురం ఇంచార్జ్ పదవి నుంచి తప్పించి షాక్ ఇచ్చారు చంద్రబాబు. ఆల్రెడీ పార్టీ కార్యవర్గ సభ్యుల బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో కూడా ఓపెన్ స్టేట్‌మెంట్ ఇచ్చి చర్చకు దారితీశారు. ఫ్లెక్సీలు, ఫెక్సీలో ఫోటో కోసం గొడవేంటి అంటూ ఇండైరెక్ట్ గా వర్మకు వార్నింగ్ ఇచ్చారు. ఇప్పుడు ఏకంగా ఆయన్ను పార్టీ ఇంచార్జ్ పదవి నుంచి తొలగించారు. అయితే తనను పిఠాపురం బాధ్యతల నుంచి తప్పించడంపై స్పందించిన వర్మ..పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉంటానంటూ కన్నీళ్లు పెట్టుకున్నారు. వర్మ. ఫక్తు టీడీపీ కార్యకర్త. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నా..పవర్‌లో ఉన్నా..వర్మది వన్ లైన్ ఎజెండా..పార్టీ కోసం పని చేయడమే. అయితే గత ఎన్నికల్లో పొత్తుల్లో భాగంగా పిఠాపురం సీటును జనసేన చీఫ్ పవన్ కల్యాణ్‌కు ఇచ్చారు. అప్పుడే వర్మ తన అసంతృప్తిని వ్యక్తం చేయడంతో..చంద్రబాబుతో సహా లోకేశ్ సర్దిచెప్పి భవిష్యత్‌పై భరోసా ఇచ్చారు. ఫ్యూచర్‌లో ఎమ్మెల్సీ లేకపోతే మరేదైనా ఆ స్థాయి కార్పొరేషన్ ఛైర్మన్ పోస్ట్ ఇస్తామని కూడా హామీ ఇచ్చారు. అందుకు తగ్గట్లుగానే అధిష్టానం మాటకు కట్టుబడి పవన్ కోసం ప్రచారం చేశారు వర్మ. ఆయన ఫ్యామిలీ కూడా పవన్ గెలుపు కోసం హార్ట్ ఫుల్‌గా క్యాంపెయిన్ చేసింది. ఆ తర్వాత ప్రభుత్వం ఏర్పడ్డాక వర్మకు ఏదో ఒక పదవి ఇస్తారన్న టాక్ నడిచింది. మధ్యలో ఇద్దరు గన్‌మెన్‌లను కూడా ఇచ్చింది ప్రభుత్వం. కానీ ఇప్పటివరకు ఆయనకు ఏ పదవి దక్కలేదు. దీంతో రానురాను వర్మలో అసంతృప్తి బయటపడుతూ వచ్చింది.తనకు ఏ పదవి దక్కలేదన్న అసంతృప్తితో..ఇంటెన్షన్ వేరు..బరస్ట్ అవుతున్నది అందుకోసం కాదు అన్నట్లుగా ఎప్పుడూ ఏదో ఒక ఇష్యూతో వార్తల్లో ఉంటూ వచ్చారు. పిఠాపురంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాల్లో చంద్రబాబు ఫోటోను చిన్నగా వేశారని ఓసారి అధికారులపై సీరియస్ అయ్యారు వర్మ. మరోసారి పిఠాపురం అభివృద్ధి కమిటీ సమావేశంలో ఫ్లెక్సీలో సీఎం ఫోటో లేదంటూ రాద్ధాంతం చేశారు. జనసేన నేత, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబుతో మాటల యుద్ధం నడిచింది. దీంతో కూటమిలో కుతకుతలతో..పవన్ నియోజకవర్గంలో టీడీపీ, జనసేన నేతలకు పొసగట్లేదన్న వార్తలు హల్‌చల్ చేశాయి. ఇక ఇలా చూసుకుంటే పోతే మొదటికే మోసం వస్తుందని భావించిన సీఎం చంద్రబాబు..కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుగు తమ్ముళ్లు చర్చించుకుంటున్నారు. వర్మ పార్టీ కోసం పని చేసిన సిన్సియర్ కార్యకర్తే అయినా..ప్రస్తుత పరిస్థితుల్లో కూటమికే చంద్రబాబు ప్రయారిటీ ఇస్తున్నారన్నది ఓపెన్ సీక్రెట్ అయిపోయింది.వార్తా సేవలుఅయితే ఒక్క పిఠాపురంలోనే కాదు..రాష్ట్రంలో పలు నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేన నేతల మధ్య పొసగట్లేదు. కొన్ని చోట్ల అయితే టీడీపీ ఎమ్మెల్యేలు టంగ్ స్లిప్ అవుతూ పార్టీకి తలనొప్పులు తెచ్చిపెడుతున్న పరిస్థితి. ఇలా అన్ని గమనించిన చంద్రబాబు..పిఠాపురం నుంచే ఆపరేషన్ స్టార్ట్ చేశారన్న టాక్ వినిపిస్తోంది. వర్మ లాంటి నేతకే షాక్ ఇచ్చారనే ఇండికేషన్ ఒకటి అయితే..పవన్‌కు, కూటమికి చంద్రబాబు ఇస్తున్న ప్రయారిటీ కూడా ఎక్స్‌పోజ్ చేసినట్లు అయిందన్న చర్చ జరుగుతోంది. ఇప్పుడు పదవి నుంచి తప్పించింది వర్మనే అయినా..ఈ సెగ అందరికీ తాకేలా చేయాలన్నదే బాబు ఆలోచనగా చెప్పుకుంటున్నారు. కూటమిలో భాగస్వామిగా ఉన్న జనసేన, బీజేపీ కూడా ఇలాగే సైడ్ ట్రాక్ పడితే ఇంతే స్ట్రిక్ట్‌గా బిహేవ్ చేసేలా బాబు రూట్‌మ్యాప్ వేశారని చర్చించుకుంటున్నారు.

## 483 ఫేక్ న్యూస్ కేసుల్లో ఏపీ టాప్

విజయవాడ, మే 9, 2024 సంవత్సరంలో దేశవ్యాప్తంగా మొత్తం 483 ఫేక్ న్యూస్ కేసులు నమోదవగా.. అందులో 203 కేసులు ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే నమోదయ్యాయి. దీంతో ఫేక్ న్యూస్ కేసుల్లో దేశంలోనే ఏపీ మొదటి స్థానంలో నిలిచింది. తెలంగాణలో 139 కేసులు నమోదయ్యాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు కలిపి దేశవ్యాప్తంగా నమోదైన ఫేక్ న్యూస్ కేసుల్లో దాదాపు 70 శాతం వాటాను కలిగి ఉండటం గమనార్హం. సోషల్ మీడియాలో రాజకీయ అంశాలపైనే కాకుండా మతపరమైన అంశాలు, సామాజిక వివాదాలు, సాధారణ ఘటనలపైనా తప్పుడు ప్రచారాలు భారీగా పెరిగినట్లు నివేదికలో వెల్లడైంది. ఫేక్ పోస్టులు, మోర్ఫింగ్ వీడియోలు, తప్పుడు ప్రచారాలతో ప్రజల్లో గందరగోళం సృష్టించే ఘటనలు అధికమయ్యాయని నేషనల్ క్రైం బ్యూరో రికార్డ్స్ పేర్కొంది.ఇక సైబర్ నేరాల విషయంలోనూ ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది. 2024లో రాష్ట్రంలో మొత్తం 2,528 సైబర్ క్రైమ్ కేసులు నమోదయ్యాయి. గత ఏడాదితో పోలిస్తే సైబర్ నేరాలు 8 శాతం పెరిగినట్లు నివేదిక తెలిపింది. ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ యాప్స్, సోషల్ మీడియా బ్లాక్‌మెయిలింగ్, డిజిటల్ ఫ్రాడ్స్ పెరుగుతున్నట్లు అధికారులు గుర్తించారు. మొత్తం నేరాల పరంగా కూడా ఏపీలో పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు ఔఅఖీః గణాంకాలు చెబుతున్నాయి. 2024లో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1,16,076 కేసులు నమోదయ్యాయి. ముఖ్యంగా హింసాత్మక నేరాలు భారీగా పెరిగినట్లు నివేదికలో వెల్లడైంది.మహిళలపై నేరాల విషయంలో కూడా ఆంధ్రప్రదేశ్ టాప్ రాష్ట్రాల్లో ఒకటిగా నిలిచింది. మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించే నేరాల్లో రాష్ట్రంలో 2,965 కేసులు నమోదయ్యాయి. మహిళల వేధింపుల కేసుల్లో దేశంలో మూడో స్థానంలో ఏపీ నిలవడం ఆందోళన కలిగిస్తోంది.మానవ అక్రమ రవాణా కేసుల్లోనూ ఆంధ్రప్రదేశ్ దేశంలో మూడో స్థానంలో నిలిచినట్లు ఔఅఖీః పేర్కొంది. మరోవైపు 2024లో రాష్ట్రంలో మొత్తం 898 హత్య కేసులు నమోదయ్యాయి. అంటే సగటున రోజుకు రెండు నుంచి మూడు హత్యలు జరుగుతున్నట్లు ఔఅఖీః గణాంకాలు వెల్లడిస్తున్నాయి.రోడ్డు ప్రమాదాల విషయంలో కూడా ఏపీ దేశంలో 9వ స్థానంలో నిలిచింది. పెరుగుతున్న ప్రమాదాలు, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలు ప్రధాన కారణాలుగా అధికారులు భావిస్తున్నారు. ఔఅఖీః నివేదికతో రాష్ట్రంలో సోషల్ మీడియా దుర్వినియోగం, సైబర్ నేరాలు, మహిళలపై నేరాలు, హింసాత్మక ఘటనలపై మరోసారి తీవ్ర చర్చ మొదలైంది. ఎన్నికల సమయంలో ఫేక్ ప్రచారాలను అరికట్టేందుకు కఠిన చర్యలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

## కూటమి గూటికి వైసీపీ ఎమ్మెల్యేలు

విజయవాడ, మే 9, ప్రస్తుతం కూటమిలో ఎమ్మెల్యేలుగా ఉన్న వారిలో కొంత మంది వైసీపీకి టచ్ లో ఉన్నారంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. ఇటీవల వైసిపి నాయకులు సైతం అవును... కొందరు టచ్ లో ఉన్నారంటూ వ్యాఖ్యానించారు. దీంతో ఇది వాస్తవమేనా.. అసలు ఆ పరిస్థితి ఎందుకు వస్తుంది.. అనేది రాజకీయంగా ఆసక్తిగా మారింది. నిజానికి ఇలాంటి పరిస్థితి ఉంటుందని ఎవరూ ఊహించరు. కానీ రాష్ట్రంలో కొంతమంది ఎమ్మెల్యేలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో అలాంటి వారిని వైసిపి నాయకులు తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు అయితే చేస్తున్నారు..కానీ ఎవరూ ఈ విషయంలో బయటపడటం లేదు. వచ్చే ఎన్నికల నాటికి కూటమి ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచేలా వైసిపి చేస్తున్న ప్రయత్నాల నేపథ్యంలోనే ఇప్పుడు కొంత మంది ఎమ్మెల్యేలు తమ వైపు ఉన్నారని చెబుతుండడం ఆసక్తిగా మారింది. అయితే, ఇప్పటికిప్పుడు దీనివల్ల ఇటు కూటమికి వచ్చిన నష్టం కానీ అటు వైసిపికి వచ్చిన లాభంగానీ ఏమీ కనిపించడం లేదు. ఇది కేవలం ప్రచారం మాత్రమే. ఇది ఒక రకంగా ప్రభుత్వంపై వైసీపీ చేస్తున్న పరోక్ష వ్యతిరేక ప్రచారంగా కూడా పరిశీలకులు భావిస్తున్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారని.. పాలనకు కూడా వ్యతిరేకంగా ఉన్నారని.. చెప్పడం ద్వారా ప్రభుత్వాన్ని పలుచన చేసే పరిస్థితి ఏర్పడుతుంది. అటు సీమ నుంచి ఇటు ఉత్తరాంధ్ర వరకు కొంతమంది ఎమ్మెల్యేల పరిస్థితి ఇబ్బందికరంగా ఉన్న మాట వాస్తవమే. ప్రభుత్వంలో ఉన్నప్పటికీ వారు అసంతృప్తితోనే ఉన్నారు. ఈ విషయంపై పార్టీలోనూ ప్రభుత్వంలోనూ చర్చ కూడా నడుస్తోంది. ఇది ఒక పార్టీకి సంబంధించిన విషయం కాదు. బిజెపిలో ఆదినారాయణ రెడ్డి నుంచి జనసేనలో లోకం మాధవి వరకు కూడా చాలామంది అసంతృప్తితో ఉన్నారు. ఇక, టిడిపిలో ఈ సంఖ్య మరీ ఎక్కువగా ఉంది. అయితే, ఎప్పటికప్పుడు ఆయా పార్టీలు నేతలతో మాట్లాడుతున్నాయి. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితిని చక్కదిద్దుకునే దిశగా పని చేస్తున్నారు. కలివిడిగా ముందుకు సాగాలని చెబుతున్నారు. దీంతో తరచుగా వస్తున్న విభేదాలు ఒకింత సమస్యగా మారే పరిస్థితి ఏర్పడింది. కానీ, ఈ సమయంలోనే వైసీపీ ఇలాంటి నేతలను తమ వైపు ఉన్నారని చెప్పుకోవడం ద్వారా ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టే సరికొత్త వ్యూహాన్ని అమలు చేస్తుందన్న వాదన బలంగా వినిపిస్తోందిఇది నిజం కాదని, కొంతమందిలో అసంతృప్తి ఉన్న మాట వాస్తవమేనని అయినంత మాత్రాన వారంతా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నట్టు కాదని టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. ఇక జనసేనలోనూ ఈ తరహా చర్చ నడుస్తున్నప్పటికీ ఎవరు పార్టీ వదిలేసి వెళ్లే పరిస్థితి ఉండదని చెబుతున్నారు. బిజెపిలో ఈ విషయంపై నాయకులు మౌనంగా ఉన్నారు. ముఖ్యంగా ఆదినారాయణ రెడ్డి వంటి సీనియర్ నాయకుడి వ్యవహారంలో ఎవరు మాట్లాడటం లేదు. ఇక, ఉత్తరాంధ్రలో విష్ణుకుమార్ రాజు కూడా తీవ్ర అసంతృప్తి తో ఉన్న మాట వాస్తవమే. అయినప్పటికీ ఆయన పార్టీని వదిలి వెళ్లే టైపు నాయకుడు కాకపోవడం విశేషం. మొత్తంగా చూస్తే వైసిపి చేస్తున్న ఎమ్మెల్యేల ప్రచారం కేవలం రాజకీయం కోసమేనని స్పష్టమవుతుందని పరిశీలకులు భావిస్తున్నారు.



# బియ్యాన్ని నానబెట్టి వండుతున్నారా?



బియ్యం మన రోజువారీ ఆహారంలో ప్రధాన భాగం. బియ్యాన్ని నానబెట్టి వండడం అనేది ఆరోగ్యకరమైన అలవాటు. ఇది శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. బియ్యాన్ని నానబెట్టడం వల్ల పోషకాలు మెరుగుపడటమే కాకుండా, వంట సమయంలో సమయాన్ని కూడా తగ్గించవచ్చు. ఈ విధానం పురాతన కాలం నుండి అనుసరిస్తున్నారు. ఇక్కడ, బియ్యాన్ని నానబెట్టి వండడం వల్ల కలిగే ముఖ్యమైన ప్రయోజనాలను చూద్దాం. 1. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: బియ్యంలో కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు ఉంటాయి, వీటిని శరీరం జీర్ణం చేసుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది. బియ్యాన్ని నానబెట్టినప్పుడు, ఈ కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు సాధారణ చక్కెరలుగా విచ్ఛిన్నమవుతాయి. దీనివల్ల జీర్ణక్రియ సులభతరం అవుతుంది. ముఖ్యంగా మలబద్ధకం, కడుపు ఉబ్బరం వంటి జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నవారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. 2018లో 'జర్నల్ ఆఫ్ ఫుడ్ ఇంజనీరింగ్'లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, బియ్యాన్ని నానబెట్టి వండటం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుందని, మలబద్ధకం సమస్యలు తగ్గుతాయని కనుగొన్నారు. ంశ్రీబనీ ఖీవజీట "మినప గారెలు, కొచ్చరి చట్నీ కలిపి తింటున్నారా? " 2. పోషకాలను గ్రహించడంలో సహాయపడుతుంది: బియ్యంలో ఫైటిక్ యాసిడ్ ఉంటుంది. ఇది కొన్ని ఖనిజాలను, ముఖ్యంగా ఇనుము, జింక్ మరియు కాల్షియంను శరీరం గ్రహించడాన్ని నిరోధిస్తుంది. బియ్యాన్ని నానబెట్టడం వల్ల ఫైటిక్ యాసిడ్ స్థాయిలు తగ్గుతాయి, తద్వారా శరీరం ఈ పోషకాలను మరింత సమర్థవంతంగా గ్రహించగలుగుతుంది. "చికెన్, మటన్ లివర్ తింటున్నారా? అందులో ఏముందో తెలుసా?" 3. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: బియ్యాన్ని నానబెట్టి వండటం వల్ల గ్లైసెమిక్ ఇండెక్స్ (ఉఎ) తగ్గుతుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ అనేది ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను ఎంత త్వరగా పెంచుతాయో కొలిచే ఒక కొలమానం. తక్కువ ఉఎ కలిగిన ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతాయి. కాబట్టి, డయాబెటిస్ ఉన్నవారు లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించాలనుకునే వారు నానబెట్టిన బియ్యాన్ని తీసుకోవడం మంచిది. 4. వంట సమయాన్ని తగ్గిస్తుంది: "బరువు తగ్గి స్లిమ్ గా కనిపించాలా? సూపర్ డ్రింక్.. వందశాతం రిజల్ట్!" బియ్యాన్ని నానబెట్టడం వల్ల అవి నీటిని గ్రహిస్తాయి, దీనివల్ల అవి త్వరగా ఉడుకుతాయి. ఇది సమయాన్ని మరియు శక్తిని ఆదా చేస్తుంది. ముఖ్యంగా బిజీగా ఉండే వారికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది. 5. అక్రిలమైడ్ స్థాయిలను తగ్గిస్తుంది: అక్రిలమైడ్ అనేది అధిక ఉష్ణోగ్రతల వద్ద కొన్ని ఆహారాలలో ఏర్పడే ఒక రసాయనం. కొన్ని అధ్యయనాల ప్రకారం ఇది ఆరోగ్యానికి హానికరం. బియ్యాన్ని నానబెట్టడం వల్ల అక్రిలమైడ్ స్థాయిలు తగ్గుతాయని కనుగొన్నారు. 6. అన్నం రుచిని మెరుగుపరుస్తుంది: ంటలవతీబితిబవఎవనిబి నానబెట్టిన బియ్యం వండిన తర్వాత మరింత మృదువుగా మరియు తేలికగా ఉంటాయి. ఇది అన్నం రుచిని కూడా మెరుగుపరుస్తుంది. బియ్యాన్ని ఎలా నానబెట్టాలి: బియ్యాన్ని శుభ్రంగా కడగాలి. తగినంత నీటిలో బియ్యాన్ని వేసి కనీసం 30 నిమిషాలు నానబెట్టాలి. సాధారణంగా, బియ్యాన్ని 30 నిమిషాల నుండి 2 గంటల వరకు నానబెట్టవచ్చు. కొన్ని రకాల బియ్యానికి ఎక్కువ సమయం పట్టవచ్చు. నానబెట్టిన నీటిని వంపేసి, బియ్యాన్ని సాధారణంగా వండాలి. అయితే బియ్యాన్ని ఎక్కువసేపు నానబెడితే అందులోని కొన్ని పోషకాలు నీటిలో కరిగిపోయే అవకాశం ఉంది. కాబట్టి, సరైన సమయం పాటించడం ముఖ్యం. బియ్యాన్ని నానబెట్టడం అనేది ఒక సులభమైన ప్రక్రియ, కానీ ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. కాబట్టి, విూ ఆహారంలో ఈ అలవాటును చేర్చుకోవడం మంచిది.

# ఈ మద్యంతో చిల్ అవ్వండి.. వెచ్చని తోడు దొరుకుంది..!

శీతాకాలంలో చలి వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గిపోతుంది, ఇది కొంతమంది కోసం అసౌకర్యంగా అనిపిస్తుంది. చలిని తగ్గించడానికి, మనం మన ఆహారపు అలవాట్లను మార్చడమే కాకుండా, వేడి అనుభూతిని కలిగించే పానీయాలు తీసుకోవడం అనేకమందికి సహాయపడుతుంది. వేడి వేడి ఆహారం తీసుకుంటుంటారు. అంతే కాకుండా సూప్స్ తాగుతారు. అయితే భారతదేశంలో శీతాకాలంలో కొన్ని ప్రత్యేకమైన మద్యం రకాల ప్రాచుర్యం పొందాయి. ఇవి చలి తగ్గించి శరీర ఉష్ణోగ్రత పెంచే లక్షణాలు కలిగిఉంటాయి. కానీ అధికంగా మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరం అని మాత్రం గుర్తించుకొండి.. భారతదేశంలో చలికాలంలో అత్యంత ప్రజాదరణ పొందిన పానీయాలలో ఓల్డ్ మాంక్ ఒకటి. ఇది ముదురు రంగులో ఉండే రమ్, దీనిని చాలా మంది నేరుగా లేదా కొద్దిగా వేడి నీటితో కలుపుకొని తాగుతారు. ఇది శరీరానికి వెచ్చదనాన్ని ఇవ్వడమే కాకుండా, చలికి సంబంధించిన జలుబు, దగ్గు నుండి ఉపశమనం కలిగిస్తుంది అని నమ్ముతారు. దీని సువాసన, తక్కువ ధర కారణంగా ఇది చాలా మందికి ఇష్టమైన పానీయంగా మారింది.మహిళలు బీట్‌రూట్ జ్యూస్ తాగితే శరీరంలో కలిగే మార్పులు ఇవే.!2. బ్రాందీబ్రాందీ కూడా చలికాలంలో వెచ్చగా ఉండటానికి ఒక మంచి ఎంపిక. ఇది వైన్ నుండి స్వేదనం చేయబడిన ఒక రకమైన మద్యం. దీనిని సాధారణంగా స్నిఫ్టర్ గ్లాసులో వేడి చేసి తాగుతారు. బ్రాందీ శరీరాన్ని వెచ్చగా ఉంచడమే కాకుండా, జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది.3. విస్కీ విస్కీ ప్రపంచవ్యాప్తంగా చలికాలంలో తాగే ఒక ప్రసిద్ధ పానీయం. భారతదేశంలో కూడా ఇది చాలా ప్రాచుర్యం పొందింది. సింగిల్ మాల్ట్, బ్లాండెడ్ విస్కీ వంటి అనేక రకాల విస్కీలు అందుబాటులో ఉన్నాయి. వీటిని నేరుగా లేదా సోడా, నీటితో కలుపుకొని తాగుతారు. చలిని తట్టుకోవడానికి విస్కీ ఒక ఉత్తమమైన ఎంపిక.4. వైన్ రెడ్ వైన్ చలికాలంలో తాగడానికి ఒక అద్భుతమైన పానీయం. ఇది శరీరాన్ని వెచ్చగా ఉంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. రెడ్ వైన్‌లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మంచివి.మైగ్రేన్ తలనొప్పితో ఇబ్బంది పడుతున్నారా? ఇలా ట్రై చేస్తే చాలు!5. ఫెన్నీ ఫెన్నీ గోవాలో తయారయ్యే ఒక ప్రత్యేకమైన మద్యం. ఇది జీడిపప్పు లేదా కొబ్బరి నుండి తయారు చేస్తారు. చలికాలంలో గోవాను సందర్శించేవారికి ఇది ఒక తప్పనిసరిగా తాగవలసిన పానీయం.6. హాట్ టాడీ హాట్ టాడీ అనేది విస్కీ, తేనె, నిమ్మరసం, వేడి నీటితో తయారు చేసిన ఒక సాంప్రదాయ పానీయం. ఇది చలికి సంబంధించిన లక్షణాల నుండి ఉపశమనం పొందడానికి ఒక అద్భుతమైన మార్గం.మసాలా వైన్ అనేది సుగంధ ద్రవ్యాలు, పండ్లతో వేడి చేసిన రెడ్ వైన్. ఇది యూరోప్‌లో చలికాలంలో చాలా ప్రసిద్ధి చెందిన పానీయం. భారతదేశంలో కూడా దీని ప్రాచుర్యం పెరుగుతోంది.ఉల్లికాడలను ఆహారంతో కలిపి తీసుకుంటున్నారా?"ఉల్లికాడలను ఆహారంతో కలిపి తీసుకుంటున్నారా?"ముఖ్య గమనిక:మద్యం సేవించడం ఆరోగ్యానికి హానికరం. మితంగా మద్యం సేవించండి. గర్భిణీ స్త్రీలు మరియు కొన్ని ఆరోగ్య సమస్యలు ఉన్నవారు మద్యం సేవించకూడదు. డ్రైవింగ్ చేసే ముందు మద్యం సేవించకూడదు.










# చికెన్, మటన్ లివర్ తింటున్నారా? అందులో ఏముందో తెలుసా?



ప్రస్తుతం జోమాటో, స్విగ్గీ లాంటివి అందుబాటులోకి వచ్చిన తర్వాత కూర్చున్న చోట నుంచే ఆహారం మనకు అందుబాటులోకి వచ్చేస్తోంది. కాలు కదిపే పనికూడా లేదు. రోజురోజుకు మాంసాహారం తినేవారి సంఖ్య పెరుగుతూ వస్తోంది. శాఖాహారం అంటే చిన్నచూపుగా చూస్తున్నారు. స్నేహితులతో కలిసి పార్టీ చేసుకోవాలన్నా, చివరకు ఇంట్లో శుభకార్యం ఉన్నా మాంసాహారమే పెడుతున్నారు. కొంతవరకే బాగుంటుంది మాంసాహారం తినడం. ఎక్కువగా తిన్నా అనారోగ్యమే కలుగుతుంది. చికెన్ అయినా, మటన్ అయినా అందరూ లివర్ తింటుంటారు. దానివల్ల ఉపయోగాలు తెలుసుకుందాం. అత్యంత ధనిక ఆహారం మటన్ లివర్ ఐరన్‌కు అత్యంత ధనిక ఆహారం. రక్తహీనతను నివారించడానికి, శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్‌ను సరఫరా చేయడానికి ఎంతో అవసరం. విటమిన్ బి12 రోగ నిరోధక శక్తిని పెంచడంలో, నరాల ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తుంది. మటన్ లివర్ లో ఇది ఉంది. విటమిన్ ఎ కళ్ళ ఆరోగ్యానికి, చర్మం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మటన్ లివర్‌లో విటమిన్ ఎతో పాటు, ఇతర కొవ్వు కరిగే విటమిన్లు కూడా పుష్కలంగా ఉంటాయి. మటన్ లివర్ జింక్, కాపర్ వంటి ముఖ్యమైన ఖనిజాలకు నిలయం. ఈ ఖనిజాలు ఎంజైమ్‌ల పనితీరును మెరుగుపరచడంలో, శరీరంలోని వివిధ రసాయన ప్రక్రియలను సమతుల్యం చేయడంలో సహాయపడతాయి. "మినప గారెలు, కొచ్చరి చట్నీ కలిపి తింటున్నారా? " ఐరన్ అధికంగా ఉంటుంది ఐరన్ అధికంగా ఉండటం వల్ల, రక్తహీనతతో బాధపడే వారికి మటన్ లివర్ అద్భుతమైన ఆహారం. ఇందులో ఉండే విటమిన్ బి12 రోగ నిరోధక శక్తిని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. విటమిన్ ఎ కళ్ళ ఆరోగ్యాన్ని కాపాడడంలో సహాయపడుతుంది. చర్మాన్ని మెరుగుపరుస్తుంది. మటన్ లివర్‌లోని ప్రోటీన్ కండరాల పెరుగుదలకు, మరమ్మతుకు ఎంతో అవసరం. శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తుంది. మటన్ లివర్‌లో కొలెస్ట్రాల్ స్థాయిలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, కొలెస్ట్రాల్ సమస్యలు ఉన్నవారు తక్కువ మొత్తంలో తీసుకోవాలి. మూత్రపిండాల సమస్యలు ఉన్నవారు వైద్యుల సలహా తీసుకుని తినాలి. గర్భవతులు మరియు పాలిచ్చే తల్లులు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. మటన్ లివర్ ఎంత పోషకాల గని అయినా మితంగా తినడమే మంచిదని వైద్యులు, పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు.

# బ్రేక్ ఫాస్ట్ లో పూరీ, వడ, గారెలు.. ఇలా ఆయిల్ ఫుడ్స్ తింటున్నారా? డేంజర్!

చాలామంది ఉదయం పూట రకరకాల అల్పాహారాలను తీసుకుంటూ ఉంటారు. అయితే ఉదయం అల్పాహారం తీసుకునేవారు ఆరోగ్యకరమైన అల్పాహారాన్ని తీసుకోవడం మంచిది. మన శరీరానికి కావలసిన పోషకాలను ఇచ్చేది. మన శరీర బరువు పెరగకుండా మనకు ఆరోగ్యాన్ని ఇచ్చేది అయిన ఆహారాన్ని మాత్రమే అల్పాహారంగా తీసుకోవాలి. ఉదయం అల్పాహారంలో ఇవి తినొద్దు మనం తీసుకునే బ్రేక్ ఫాస్ట్ లో ప్రోటీన్లు, విటమిన్లు, పీచు పదార్థాలు, క్యాల్షియం తదితర అన్ని పోషకాలు ఉండేలా చూసుకోవాలి. అయితే ఈ విషయంలో చాలామంది శ్రద్ధ పెట్టడం లేదు. ఏది పడితే అది తింటూ ఆరోగ్యాన్ని పాడు చేసుకుంటున్నారు. ఉదయం అల్పాహారంలో ఏది పడితే అది తినడం మంచిది కాదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరీ ముఖ్యంగా బయట నుంచి తీసుకువచ్చిన అల్పాహారాన్ని తినడం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు. "ఆర్థిక సంస్కర్త మన్మోహన్ ఆస్తులు, అప్పుల లెక్కలు..!!" ఉదయం బ్రేక్ ఫాస్ట్ లో ఆయిల్ ఫుడ్ తింటే డేంజర్ చాలామంది తమ బ్రేక్ ఫాస్ట్ లో ఆయిల్ ఫుడ్స్ ను ఎక్కువగా



తీసుకుంటారు. పూరి, వడ, బోండా ఇలా ఎక్కువ నూనెలో తయారు చేసిన వాటిని అల్పాహారంగా తింటూ ఉంటారు. ఉదయం పూట ఆయిల్ ఫుడ్స్ ని ఎక్కువగా తినడం వల్ల మన శరీర మెటబాలిజం తగ్గిపోతుంది. అంతేకాదు అది మన శరీరం పైన చాలా దారుణంగా పనిచేస్తుంది. బయట ఆయిల్ ఫుడ్స్ తినొద్దు .. రీజన్ ఇదే ఆయిల్ ఫుడ్స్ ఎక్కువగా తినేవారిలో శరీరం పనితీరు మందగిస్తుంది. బద్ధకంగా అనిపిస్తుంది. శరీరం హెవీగా అనిపించడం మాత్రమే కాకుండా ఏ పని చేయాలన్నా ఇబ్బందిగా అనిపిస్తుంది. ఇక ఆయిల్ ఫుడ్స్ తినేవాళ్లు బయట ఫుడ్స్ తినడం మరింత డేంజర్. ఎందుకంటే బయట పూరి, బోండా, వడ తయారు చేసే ఆయిల్ ఒకసారి వాడిన తర్వాత పదే పదే ఉపయోగిస్తారు. అనేక జబ్బులు వచ్చే ఛాన్స్ అటువంటి నూనెలతో చేసిన ఫుడ్స్ ఎక్కువగా తినడం వల్ల హార్ట్ ఎటాక్స్, ఫ్యాటీ లివర్ సమస్య, షుగర్, క్యాన్సర్ వంటి అనేక జబ్బులు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి ఆయిల్ ఫుడ్స్ బయట తినడం అస్సలు మంచిది కాదు. ఇక బ్రేక్ ఫాస్ట్ లో తినడం ఏమాత్రం సూచించదగింది కాదు. "మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు ప్లేస్, టైమ్ ఫిక్స్–కేంద్ర హోంశాఖ ప్రకటన..! " బ్రేక్ ఫాస్ట్ లో ఈ ఫుడ్స్ తో జాగ్రత్త అప్పుడప్పుడు పూరి, బోండా, వడా లాంటివి తినవచ్చు, కానీ వాటిని ఇంట్లోనే ఫ్రెష్ ఆయిల్ తో తయారు చేసుకుని తింటే మంచిది. అలా కాకుండా బయట ఇష్టారాజ్యంగా తింటే మాత్రం ఖచ్చితంగా ఆసుపత్రిలో చేరాల్సి వస్తుంది. కనుక బ్రేక్ ఫాస్ట్ లో ఈ ఫుడ్స్ తో జాగ్రత్త.

# క్యాలీఫ్లవర్ తో ఆరోగ్య ప్రయోజనాలు కోకొల్లలు, తెలిస్తే వదిలిపెట్టరు!

నిజ జీవితంలో మనం తినే ఆకుకూరలు, కూరగాయలు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి. అలా ఆరోగ్య ప్రయోజనాలు ఇచ్చే వాటిలో క్యాలీఫ్లవర్ కూడా ఒకటి. ముఖ్యంగా ఈ శీతాకాలంలో వచ్చే క్యాలీఫ్లవర్ మన శరీరానికి కావలసిన బోలెడన్ని పోషకాలను ఇస్తుంది. మరి క్యాలీఫ్లవర్ తింటే ఎటువంటి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి అనేది ఇప్పుడు తెలుసుకుందాం.క్యాలీఫ్లవర్ లో ఫుల్ పోషకాలుక్యాలీఫ్లవర్ లో విటమిన్ సి, విటమిన్ బీ6, విటమిన్ కే, ఫోలేట్, పొటాషియం, మాంగనీస్, ఫాస్ఫరస్, ఫైబర్ తో పాటు మన శరీరానికి ఉపయోగపడే ఎన్నో పోషకాలు ఉంటాయి. క్యాలీఫ్లవర్ ను ప్రతిరోజు తినడం వల్ల మన ఆరోగ్యానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి. క్యాలీఫ్లవర్ లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల ఇవి మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి.ఈ మద్యంతో చిల్ అవ్వండి.. వెచ్చని తోడు దొరుకుంది..!క్యాలీఫ్లవర్ తో బీపీకి చెక్క్యాలీఫ్లవర్ లో ఉండే ఆరోగ్యకరమైన మూలకాలు రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. ఫలితంగా మన గుండె ఆరోగ్యానికి కూడా మంచి జరుగుతుంది. బీపీ కంట్రోల్ లోకి వస్తుంది. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గడం వల్ల బరువు కూడా అదుపులోకి వస్తుంది. క్యాలీఫ్లవర్ మన జీర్ణ క్రియను మెరుగుపరుస్తుంది.క్యాలీఫ్లవర్ తో టాక్సిన్స్ బయటకుక్యాలీఫ్లవర్ లో ఉండే ఫైబర్ మన జీర్ణ ప్రక్రియ సాఫీగా జరగడానికి దోహదం చేస్తుంది. మన శరీరంలోని టాక్సిన్స్ సులభంగా బయటకు పంపడానికి క్యాలీఫ్లవర్ దోహదం చేస్తుంది. క్యాలీఫ్లవర్ లో ఉండే సల్ఫర్ నైట్రేట్లు, యాంటీ ఆక్సిడేట్లు, గ్లూకోసినోలేట్స్ మన శరీరంలో అన్ని టాక్సిన్స్ ను బయటకు పంపడంలో కీలకంగా పనిచేస్తాయి. సూర్యుని నుండి వచ్చే అతినీలలోహిత కిరణాల నుండి క్యాలీఫ్లవర్ మన చర్మాన్ని రక్షిస్తుంది.క్యాలీఫ్లవర్ తో బరువుకు చెక్క్యాలీఫ్లవర్ లో క్యాలరీలు తక్కువగా ఉంటాయి.




# టీమిండియా టీ20 కెప్టెన్‌గా సంజు శాంసన్!

టీమిండియా టీ20 కెప్టెన్సీలో ఊహించని మలుపు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం కెప్టెన్‌గా ఉన్న సూర్యకుమార్ యాదవ్‌పై వేటు పడనుందని సమాచారం. ఈ క్రమంలోనే కొత్త సారథిగా శ్రేయస్ అయ్యర్ పేరు వినిపించగా.. తాజాగా వరల్డ్ కప్ హీరో సంజు శాంసన్ కూడా రేసులోకి వచ్చినట్లు తెలుస్తోంది. ఐపీఎల్ ముగిసిన తర్వాత సెలక్షన్ కమిటీ సమావేశం కానుంది. అప్పుడు కొత్త సారథిగా సంజును ప్రకటిస్తారని



సమాచారం. ఈ ఏడాది టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత భారత్ జట్టు ఎటువంటి అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడలేదు. జూన్ నెలాఖరులో ఐర్లాండ్‌తో రెండు టీ20ల సిరీస్‌తో కొత్త సీజన్‌ను ఆరంభించనుంది.సంజు శాంసన్ విషయానికి వస్తే.. టీ20 ప్రపంచకప్ 2026లో కీలక ఇన్నింగ్స్‌లు ఆడటం, ప్రస్తుతం ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున అద్భుతంగా ఆడుతున్నాడు. అలానే గతంలో రాజస్థాన్ రాయల్స్‌కు కెప్టెన్‌గా వ్యవహరించిన అనుభవం ఉంది. సంజూ వికెట్ కీపర్‌గా కూడా జట్టుకు అదనపు బలంగా ఉన్నాడు. ఈ కారణాలతో శాంసన్‌వైపు బీసీసీఐ సెలక్టర్లు మొగ్గు చూపుతున్నారని సమాచారం. ఐపీఎల్ 2026లో శాంసన్ ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడి 402 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, ఒక హాఫ్ సెంచరీ ఉన్నాయి.మరోవైపు ఐపీఎల్‌లో వంజాబ్ జట్టుకు సారథిగా, ఆటగాడిగా రాణిస్తున్నప్పటికీ చాలాకాలంగా టీ20 జట్టుకు దూరంగా ఉండటం శ్రేయస్‌కు ప్రతికూలంగా మారిందని క్రీడా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. శ్రేయస్ అయ్యర్ చివరి టీ20 మ్యాచ్ 2023 డిసెంబర్‌లో ఆడాడు. ఇంత విరామం తీసుకున్న అయ్యర్‌ను జట్టులోకి తీసుకుని నేరుగా కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించడం రిస్క్‌గా బీసీసీఐ సెలెక్టర్లు భావిస్తున్నారని సమాచారం.

# చరిత్ర సృష్టించిన ఫిన్ అలెన్.. తొలి ప్లేయర్‌గా రికార్డ్!



ఐపీఎల్ 2026లో భాగంగా శుక్రవారం ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ ఓపెనర్ ఫిన్ అలెన్ శతకంతో చెలరేగాడు. 47 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకున్నాడు. ఫిన్ సుడిగాలి ఇన్నింగ్స్ ధాటికి కేకేఆర్ 143 పరుగుల లక్ష్యాన్ని కేవలం 14.2 ఓవర్లలోనే ఛేదించింది. ఈ నేపథ్యంలోనే ఫిన్ పలు రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు.2026 క్యాలెండర్‌లో వేరువేరు టోర్నీలో సెంచరీలు చేసిన తొలి న్యూజిలాండ్ క్రికెటర్‌గా ఫిన్ అలెన్ నిలిచాడు. ఈ ఏడాదిలో బీబీఎల్‌లో పెర్త్ స్కార్చర్స్ తరఫున 53 బంతుల్లో 101 పరుగులు చేశాడు. ఇక టీ20 ప్రపంచకప్ 2026లో న్యూజిలాండ్ తరఫున 33 బంతుల్లోనే సెంచరీ మార్కు అందుకున్నాడు. తాజాగా ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో మ్యాచ్‌లో 47 బంతుల్లో శతకం సాధించాడం విశేషం.ఐపీఎల్‌లో న్యూజిలాండ్ తరఫున సెంచరీ సాధించిన రెండో బ్యాటర్‌గా ఫిన్ అలెన్ నిలిచాడు. అతడి కంటే ముందు బ్రెండన్ మెక్‌కల్లమ్ ఈ ఫీట్ సాధించాడు. మెక్‌కల్లమ్ ఐపీఎల్‌లో రెండుసార్లు సెంచరీ మార్క్ చేరుకున్నాడు. ఐపీఎల్‌లో కేకేఆర్ తరఫున ఫిన్ అలెన్‌ది నాలుగో సెంచరీ. గతంలో మెక్‌కల్లమ్ (158 నాటౌట్), వెంకటేశ్ అయ్యర్ (104), సునీల్ నరైన్ (109) సెంచరీలు సాధించారు. ఐపీఎల్‌లో కేకేఆర్ తరఫున ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన జాబితాలో ఫిన్ అలెన్ (10 ) మూడో స్థానంలో ఉన్నాడు. బ్రెండన్ మెక్‌కల్లమ్ (13), ఆండ్రీ రసెల్ (11) తొలి రెండు స్థానాల్లో ఉన్నారు.

# ధోనీ లేకున్నా సీఎస్‌కేనే టాప్.. వెనుకంజలో ఆర్‌సీబీ, ముంబై!

ఐపీఎల్ 2026 సీజన్ తుది దశకు చేరుకుంది. ప్లే ఆఫ్స్ రేసు రసవత్తరంగా మారడంతో మ్యాచ్‌లపై అభిమానుల్లో ఉత్సాహం రెట్టింపు అయ్యింది. ఆరంభ మ్యాచ్‌లు కాస్త బోరింగ్‌గా అనిపించినప్పటికీ.. సెకండాఫ్ మ్యాచ్‌లు హోరాహోరీగా సాగుతున్నాయి.ప్లే ఆఫ్స్ బెర్త్ కోసం ప్రతీ జట్టు తమ సాయశక్తులా పోరాడుతున్నాయి. దాంతో లీగ్ వీక్షకుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. ఈ సీజన్‌లో టీవీ, డిజిటల్ వేదికగా అత్యధిక వీక్షకులను ఆకర్షించిన టాప్ 5 జట్ల అధికారిక జాబితాను స్టార్ స్పోర్ట్స్ ప్రకటించింది.అయితే ఈ జాబితాలో అనూహ్యంగా చెన్నై సూపర్ కింగ్స్ అగ్రస్థానంలో నిలిచింది. డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)ని వెనక్కి నెట్టి చెన్నై సూపర్ కింగ్స్ అగ్రస్థానాన్ని కైవసం చేసుకుంది. మహేంద్ర సింగ్ ధోనీ లేకున్నా.. సీఎస్‌కే మ్యాచ్‌లకు అత్యధిక వ్యూస్ రావడం గమనార్హం.ఇప్పటివరకు పూర్తయిన 43 మ్యాచ్‌ల్లోని డేటా ఆధారంగా, చెన్నై సూపర్ కింగ్స్ సగటున 308 మిలియన్ల వీక్షకులతో అగ్రస్థానంలో నిలిచింది. మహేంద్ర సింగ్ ధోనీ ఆడకపోయినప్పటికీ.. సీఎస్‌కే అభిమాన బలం ఏ మాత్రం తగ్గలేదని ఈ గణాంకాలు నిరూపిస్తున్నాయి.ఐపీఎల్ 2025 సీజన్‌లో రజత్ పాటిదార్ సారథ్యంలో టైటిల్ గెలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.. 303 మిలియన్ల సగటు వీక్షకులతో రెండో స్థానంలో ఉంది. విరాట్ కోహ్లీ అపరిమిత అభిమాన బలమే ఈ వ్యూస్‌కు కారణం. ఆాఐ, ఖీఅఃల మధ్య కేవలం 5 మిలియన్ల వీక్షకుల వ్యత్యాసం మాత్రమే ఉంది. ప్రస్తుత టోర్నీలో వరుస ఓటములను చవిచూసినప్పటికీ, ముంబై ఇండియన్స్ 293 మిలియన్ల వీక్షకులతో మూడో స్థానంలో నిలిచింది. వారి బలమైన అభిమాన మద్దతు ఈ స్థానానికి కారణం.అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్ వంటి దూకుడైన బ్యాటర్లతో అందరి దృష్టిని ఆకర్షించిన సన్‌రైజర్స్ హైదరాబాద్ 290 మిలియన్ల వీక్షకులతో నాలుగో స్థానంలో నిలవగా.. సీజన్ తొలి భాగంలో అంతగా మెప్పించలేకపోయిన కోల్‌కతా నైట్ రైడర్స్, 280 మిలియన్ల వీక్షకులతో ఐదో స్థానాన్ని కైవసం చేసుకుంది. జట్ల ఓటములతో సంబంధం లేకుండా ఆయా ఫ్రాంచైజీల అభిమానులు తమ విధేయతను చాటుకున్నారు.



# ఆ ఇద్దరి వల్లే ఈ సెంచరీ: ఫిన్ అలెన్

తమ హెడ్ కోచ్ అభిషేక్ నాయర్, అసిస్టెంట్ కోచ్ షేన్ వాట్సన్ సహకారంతోనే సెంచరీ సాధించానని కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) విధ్వంసకర బ్యాటర్ ఫిన్ అలెన్ తెలిపాడు. తుది జట్టులో చోటు కోల్పోవడం కూడా తనకు కలిసొచ్చిందని చెప్పాడు.ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా శుక్రవారం ఢిల్లీ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) 8 వికెట్ల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను చిత్తు చేసింది. ఫిన్ అలెన్(47 బంతుల్లో 5 ఫోర్లు, 10 సిక్సర్లతో 100 నాటౌట్) అజేయ శతకంతో కేకేఆర్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. దాంతో అతనికి ప్లేయర్ ఆఫ్ ది



అవార్డ్ దక్కింది.ఈ సందర్భంగా మాట్లాడిన ఫిన్ అలెన్.. 'నేను నా బ్యాటింగ్‌లో మరిన్ని కొత్త మెళకువలు నేర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నాను. మేం ఆరంభంలోనే కొన్ని వికెట్లు కోల్పోయాం. అందుకే కొంచెం బాధ్యతగా ఆడి జట్టుకు విజయాన్ని అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. క్రీజులో నిలదొక్కుకోవడానికి ప్రయత్నించి ఆ తర్వాత దూకుడుగా ఆడాలనుకున్నాను.ఆరంభంలో పిచ్ కొంచెం సవాలుగా ఉంది. అక్షర్ పటేల్ అద్భుతంగా బౌలింగ్ చేసి మమ్మల్ని కట్టడి చేశాడు. అందుకే క్రీజులో కుదురుకుని, ఇన్నింగ్స్‌ను చివరి వరకు తీసుకెళ్లాలని అనుకున్నాను. సిక్సర్ల బాదడం నా బ్యాటింగ్ శైలి.బ్యాటింగ్ చేయడం కష్టంగా ఉన్నప్పుడు క్రీజులో ఉండటం ముఖ్యం. దీని కోసం నేను వాట్సన్, అభిషేక్ నాయర్‌లతో కలిసి పని చేస్తున్నాను. నాకు కొన్ని మ్యాచ్‌ల్లో మంచి ఆరంభాలు లభించినా అవి పెద్ద స్కోర్లుగా మల్చలేకపోయాను. కానీ ఈ రోజు వ్యక్తిగతంగా విజయం సాధించడం సంతోషంగా ఉంది.పరిస్థితిని బట్టి వ్యక్తిగత ప్రదర్శనను పక్కనపెట్టి, జట్టు అవసరానికి తగ్గట్టుగా ఆడాలి. నేను గనుక ఎక్కువ సేపు క్రీజులో ఉంటే విజయం సాధించవచ్చని నాకు తెలుసు. నేను ఎప్పుడూ కనీసం 40 బంతులు ఆడాలని లక్ష్యంగా పెట్టుకుంటాను. అది తరచుగా జరగదు. కానీ ఈ రోజు అదే నన్ను ముందుకు నడిపించింది.జట్టులో లేనప్పుడు మన ఆలోచనా దృక్పథం మారుతుంది. జట్టుకు దూరంగా ఉన్న సమయంలో మానసికంగా రిఫ్రెష్ అవ్వడానికి సమయం దొరుకుతుంది. నిజం చెప్పాలంటే, ఆరంభంలో నాపై నేనే ఎక్కువ ఒత్తిడి పెంచుకున్నాను. అందుకే కొంచెం విరామం తీసుకుని.. రిఫ్రెష్ అయ్యి మళ్ళీ తిరిగి వచ్చి ఫామ్ అందుకున్నాను.'అని ఫిన్ అలెన్ చెప్పుకొచ్చాడు.


# రెజ్లర్ వినేశ్ పోగట్‌కు షోకాజ్ నోటీసులు జారీ




న్యూఢిల్లీ: రెజ్లర్ వినేశ్ పోగట్‌కు భారతీయ రెజ్లింగ్ సమాఖ్య షోకాజ్ నోటీసు జారీ చేసింది. క్రమశిక్షణారాహిత్యానికి పాల్పడిందని, యాంటీ డోపింగ్ రూల్స్‌ను అతిక్రమించినట్లు ఆమెపై ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఈ ఏడాది జూన్ వరకు వినేశ్ ఎటువంటి టోర్నీల్లో పాల్గొనడానికి అర్హురాలు కాదని రెజ్లింగ్ సమాఖ్య పేర్కొన్నది. డబ్ల్యూఎఫ్ఐ 15 పేజీల నోటీసును జారీ చేసింది. వినేశ్ ప్రవర్తన వల్ల దేశానికి చెడ్డ పేరు వచ్చినట్లు ఆ నోటీసులో తెలిపారు. భారతీయ రెజ్లింగ్ వ్యవస్థ ఇమేజ్‌ను డ్యామేజ్ చేసిందని, డబ్ల్యూఎఫ్ఐ నిబంధనలను ఆమె ఉల్లంఘించినట్లు పేర్కొన్నారు.నాలుగు తీవ్రమైన ఆరోపణలు చేసిన ఫెడరేషన్.. వాటిపై వినేశ్‌ను వివరణ కోరింది. 2024 ఒలింపిక్స్‌లో బరువు వల్ల అనర్హత, యాంటీ డోపింగ్ రూల్స్‌ను విస్మరించడం, 2024 మార్చి సెలక్షన్ ట్రయల్స్‌లో రెండు కేటగిరీల్లో పాల్గొనడం వంటి అంశాలపై వినేశ్ పోగట్ వివరణ ఇవ్వాలని రెజ్లింగ్ సమాఖ్య కోరింది. అయితే జూన్ వరకు వినేశ్ ఎటువంటి దేశీయ టోర్నీల్లో పాల్గొనడానికి అర్హురాలు కాదని సమాఖ్య చెప్పింది.మే 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు గోండాలో జరిగే నేషనల్ ఓపెన్ ర్యాంకింగ్ టోర్నీలో కూడా పాల్గొనేందుకు అనుమతి లేదని రెజ్లింగ్ సమాఖ్య చెప్పింది. షోకాజ్ నోటీసులపై పోగట్ 14 రోజుల్లోగా స్పందించాల్సి ఉంటుంది.

# డోపింగ్ పరీక్షలకు గైర్హాజరు.. యశస్వి జైస్వాల్, షఫాలీ వర్మలకు నోటీసులు

న్యూఢిల్లీ: భారత క్రికెటర్లు యశస్వి జైస్వాల్, మహిళా క్రికెటర్ షఫాలీ వర్మకు.. జాతీయ యాంటీ డోపింగ్ ఏజెన్సీ నోటీసులు ఇచ్చింది. గత ఏడాది ఆ ఇద్దరూ డోపింగ్ పరీక్షల(ఆనీజూవ ఎవబబిబ)కు హాజరుకాలేదు. ఈ నేపథ్యంలో వారికి నాడా నోటీసులు జారీ చేసింది. అయితే ఆ పరీక్షలకు ఎందుకు మిస్సయారన్న విషయాన్ని ఇంత వరకు ఆ క్రికెటర్లు వెల్లడించలేదు. ఆ ఇద్దరు కూడా నాడాకు చెందిన రిజిస్టర్డ్ టెస్టింగ్ పూల్‌లో ఉన్నారు. కారణాలు వెల్లడించకపోవడం వల్ల నోటీసులు జారీ చేసినట్లు నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ పేర్కొన్నది.క్రికెటర్లకు నోటీసులు ఇవ్వడమే కాకుండా, ఈ అంశం గురించి బీసీసీఐ, ఐసీసీకి కూడా ఫిర్యాదు చేసినట్లు నాడా చెప్పింది. డోప్ వరీక్షలకు మిస్సైన అంశం గురించి నాడా నోటీసు అందినట్లు బీసీసీఐ వర్గాలు వెల్లడించాయి. ఒలింపిక్స్ క్రీడల్లో క్రికెట్‌ను ప్రవేశపెట్టారని, ఇక ఆ మెగా క్రీడల ప్రోటోకాల్ ప్రకారం అన్ని పరీక్షలకు హాజరు కావాలని బీసీసీఐ అధికారి ఒకరు తెలిపారు. ప్రస్తుతం ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున బ్యాటర్ యశస్వి ఆడుతున్నాడు. ఇక భారత మహిళల జట్టులో షఫాలీ వర్మ ఉన్నారు. ఇటీవల దక్షిణాఫ్రికా సిరీస్‌లో ఆమె ఆడారు.ఒకవేళ ఆటగాళ్లు వరుసగా మూడు సార్లు డోపింగ్ పరీక్షలకు హాజరుకాకుంటే, అప్పుడు వాళ్లను సస్పెండ్ చేసే అవకాశాలు ఉంటాయి. నాడా ఆర్టీపీ జాబితాలో 13 మంది క్రికెటర్లు ఉన్నారు. ఇండియా నుంచి డోప్ టెస్టు లిస్టులో మొత్తం 348 మంది అథ్లెట్లు ఉన్నారు. తాజాగా ఆ లిస్టులో చేరిన క్రికెటర్లలో అభిషేక్ శర్మ, అక్షర్ పటేల్ ఉన్నారు. ఒకవేళ మూడో సారి కూడా డోపింగ్ పరీక్షలకు హాజరుకాకుంటే, ఆ ఆటగాళ్లపై రెండు నిషేధం విధిస్తారు. నిషేధిత ఉత్ప్రేరకం టెర్బుటలైన్ వాడడం వల్ల క్రికెటర్ పృథ్వీ షాపై 2019లో 8 నెలల బ్యాన్ విధించిన విషయం తెలిసిందే.



# రోహిత్ శర్మ వాచ్‌ను లాక్కోవడానికి ప్రయత్నించిన అభిమాని



సెలబ్రిటీలు కనిపిస్తే సెల్ఫీ దిగేందుకు అభిమానులు, జనం ఆసక్తి చూపిస్తుంటారు. కొందరు ప్రముఖులు సెల్ఫీలు, షేక్ హ్యాండ్ ఇస్తూ అభిమానులకు ఆనందాన్ని కలిగిస్తుంటారు. అయితే కొన్ని సందర్భాల్లో సెలబ్రిటీలకు చేదు అనుభవాలు ఎదురవుతుంటాయి. సెలబ్రిటీల వస్తువులు చోరీకి గురికావడం, హీరోయిన్ పట్ల కొందరు అసభ్యంగా ప్రవర్తించడం వంటి ఘటనలు జరిగాయి. తాజాగా టీమిండియా దిగ్గజం, ముంబై ఇండియన్స్ స్టార్ రోహిత్ శర్మకు కూడా చేదు అనుభవం ఎదురైంది. రోహిత్ శర్మ తన కారులో కూర్చుని అభిమానులకు అభివాదం చేస్తున్నాడు. కొందరు రోహిత్ నుంచి షేక్ హ్యాండ్ తీసుకోగా మరికొందరు ఫొటొ దిగారు. ఈ క్రమంలోనే ఇద్దరు అభిమానులు కారులో నుంచి అభివాదం చేస్తున్న రోహిత్ శర్మ చేతి గడియారాన్ని లాక్కోవడానికి ప్రయత్నించారు. వెంటనే అప్రమత్తమైన రోహిత్ తన చేయిని లోపలికి లాక్కొని వారిని మందలిస్తూ అద్దాలు మూసివేశాడు. ఈ ఘటన ఎప్పుడు, ఎక్కడ జరిగిందనే దానిపై స్పష్టత లేదు. దీనికి సంబంధించిన వీడియో మాత్రం నెట్టింట్లో తెగ వైరల్ అవుతోంది. హిట్‌మ్యాన్ ధరించిన ఆ చేతి గడియారం 'రోలెక్స్ జిరాఫ్' బ్రాండ్‌దని, దాని విలువ దాదాపు రూ.3.25 కోట్లు ఉంటుందని నెటిజన్లు అంటున్నారు.ఇక, రోహిత్ శర్మ క్రికెట్ విషయానికి వస్తే.. ప్రస్తుతం ఐపీఎల్ 2026లో ముంబై ఇండియన్స్ తరఫున తన అద్భుత ప్రదర్శనను కొనసాగిస్తున్నాడు. లఖ్‌నవూతో జరిగిన గత మ్యాచ్‌లో ఈ ముంబై బ్యాటర్ 44 బంతుల్లో 84 పరుగులు చేసి ఆకట్టుకున్నాడు. జట్టులో స్టార్ ఆటగాళ్లకు కొదవ లేకున్నా ఈ సీజన్‌లో ముంబై ఇండియన్స్ మెరుగైన ప్రదర్శన చేయట్లేదు. ఇప్పటివరకు 10 మ్యాచ్‌లు ఆడి మూడింట మాత్రమే విజయం సాధించింది. మే 10న రాయ్‌పూర్ వేదికగా బెంగళూరుతో ముంబై తలపడనుంది.

## ఫిఫా ప్రపంచ కప్ 2026 ప్రారంభ వేడుకల్లో మెరవనున్న నోరా ఫతేహి

బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహి మరోసారి ప్రపంచ వేదికపై మెరవనుంది. గతంలో ఫిఫా ప్రపంచ కప్ ముగింపు వేడుకల్లో తన డ్యాన్స్‌తో సందడి చేసిన నోరా.. ఇప్పుడు ప్రారంభ వేడుకల్లో మెరవనున్నారు. కేవలం డ్యాన్స్‌తో కాకుండా ఈసారి పాట కూడా పాడనుండటం విశేషం. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది వీక్షించే ఈ ఈవెంట్‌లో చోటు దక్కించుకోవడం ఆమె కెరీర్‌లోనే మరో కీలక మైలురాయిగా మిగలనుందని నెటిజన్లు భావిస్తున్నారు.ఫిఫా ప్రపంచ కప్ ప్రారంభ వేడుకల్లో నోరా పాల్గొననున్నారనే విషయాన్ని అధికారికంగా ప్రకటించారు. ప్రారంభ వేడుకల్లో సందడి చేయనున్న అంతర్జాతీయ స్టార్ల జాబితా విడుదల చేయగా.. అందులో బాలీవుడ్ నటి నోరా ఫతేహి పేరు కూడా ఉండటంతో అభిమానులు సంబరపడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది క్రీడాభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫిఫా ప్రపంచ కప్ 2026 టోర్నీ ప్రారంభ వేదికగా కెనడాలోని టోరంటోలో జరగనుంది.ఇదిలా ఉంటే, ఫిఫా ప్రపంచ కప్ 2026 మ్యాచ్‌లు జూన్ 11న ప్రారంభం కానున్నాయి. జులై 19 వరకు ఈ మెగా టోర్నీ కొనసాగనుంది. 39 రోజుల పాటు జరిగే ఈ టోర్నీకి కెనడా, మెక్సికో, యూఎస్ఏ ఆతిథ్యం ఇస్తున్నాయి. ఫిఫా వరల్డ్ కప్‌లో ఇప్పటి వరకు 32 దేశాలే పాల్గొంటుండగా.. ఈసారి 48 దేశాలు పోటీ పడనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే.






# శంబాల డైరెక్టర్‌తో సందీప్ కిషన్ మూవీ


టాలెంటెడ్ నటుడు సందీప్ కిషన్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు చిత్ర బృందం అదిరిపోయే కానుకను అందించింది. సందీప్ కెరీర్‌లో 33వ చిత్రంగా అత్యంత భారీ స్థాయిలో రూపొందనున్న కొత్త






ప్రాజెక్ట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఇటీవల 'శంబాల' చిత్రంతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు యుగంధర్ ముని ఈ చిత్రానికి దర్శకత్వం వహించబోతున్నాడు. ఇదొక సోషియో-ఫాంటసీ, మైథాలజికల్ అడ్వెంచర్ డ్రామాగా తెరకెక్కనుంది. 'మౌనంగా జన్మించాడు.. కాలాలను జయించేందుకు సిద్ధమయ్యాడు' అనే అర్థం వచ్చేలా విడుదల చేసిన ఈ చిత్ర అనౌన్స్‌మెంట్ పోస్టర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా పెంచేసింది. ఈ పోస్టర్‌లో సింహం ఒక చిన్నారిని చూస్తూ గంభీరంగా కనిపిస్తుండగా, మధ్యలో ఉన్న కత్తి సినిమా నేపథ్యాన్ని ప్రతిబింబిస్తోంది. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్ అన్నభిమోజు, మహిధర్ రెడ్డి ఈ పాన్-ఇండియా చిత్రాన్ని అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్నారు. తెలుగుతో పాటు తమిళం, హిందీ భాషల్లో కూడా ఈ సినిమా విడుదల కానుంది. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం, ఈ ఏడాది ఆగస్టు నుంచి రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది.


# మాస్ అండ్ అల్ట్రా స్టైలిష్ గా తారక్.. ఈ లుక్ ఎక్కడిది?



: టాలీవుడ్ యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల్లో ప్రస్తుతం ఒక ఫోటో భారీ చర్చకు దారితీస్తోంది. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ తాజాగా తన ఇన్ స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేసిన తారక్ పిక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. బ్లాక్ అండ్ వైట్ షేడ్ లో కనిపించిన ఆ పిక్ లో తారక్ స్టైలిష్ గా, మరింత స్లిమ్ గా కనిపించడం అభిమానులను ఓ రేంజ్ లో ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా వెట్ హెయిర్, స్పెషల్ గెడ్డం స్టైల్, నోట్లో టూత్ పిక్ తో కనిపించిన తారక్ లుక్ కు ఫ్యాన్స్ అంతా అట్రాక్ట్ అవుతున్నారు. ఫుల్ గా ట్రెండ్ చేస్తూ.. సూపర్ అన్న అంటూ పోస్టులు పెడుతున్నారు. మాస్ లుక్ అదిరిపోయేలా ఉందని చెబుతున్నారు. అదే సమయంలో ప్రస్తుతం స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్.. తారక్ తో తెరకెక్కిస్తున్న డ్రాగన్ మూవీలోనిదే ఆ లుక్ అంటూ డిస్కస్ చేసుకుంటున్నారు. అయితే కంప్లీట్ మాస్ అండ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఆ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పుడు తారక్ లుక్.. ఇప్పటికే ఆడియన్స్ లో భారీ అంచనాలు క్రియేట్ చేసుకున్న ఆ మూవీలోనిదో కాదో అన్నది అఫీషియల్ గా తెలియదు. కానీ అభిమానులు మాత్రం ఇదే తారక్ కొత్త అవతార్ అంటూ సోషల్ మీడియాలో ఫుల్ గా సందడి చేస్తున్నారు. ముఖ్యంగా తారక్ పిక్ ను పోస్ట్ చేసిన తమన్ కు థ్యాంక్స్ కూడా చెబుతున్నారు. దీంతో సోషల్ మీడియాలో ఇప్పుడు తారక్- తమన్ మధ్య ఉన్న రిలేషన్ మరోసారి చర్చకు వచ్చింది. వీరిద్దరి కాంబినేషన్ కు టాలీవుడ్ లో ప్రత్యేక గుర్తింపు ఉంది. గతంలో బాద్‌షా, రామయ్య వస్తావయ్యా, రభస, టెంపర్, అరవింద సమేత వీర రాఘవ వంటి సినిమాలకు తమన్ సంగీతం అందించారు. బి ఆ చిత్రాల పాటలు, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కు మంచి రెస్పాన్స్ లభించింది. ముఖ్యంగా తారక్ మాస్ ఇమేజ్ కు తగ్గట్టుగా సంగీతాన్ని అందించడంలో తమన్ ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. అదే సమయంలో పలు ఇంటర్వ్యూల్లో తమన్, తారక్ పై ఉన్న అభిమానాన్ని బహిరంగంగా వ్యక్తం చేశారు. తారక్ ను అన్న అని పిలుస్తూ.. ఆయనపై ఉన్న రెస్పెక్ట్ ని రివీల్ చేశారు. నటుడిగా మాత్రమే కాకుండా వ్యక్తిగా కూడా తారక్ ఎంతో గొప్పవారని తమన్ పలుమార్లు పేర్కొన్నారు. ముఖ్యంగా అరవింద సమేత సినిమా సమయంలో జరిగిన సంఘటనను ఆయన తరచూ గుర్తు చేసుకుంటుంటారు. తారక్ తండ్రి హరికృష్ణ మరణం తర్వాత కూడా షూటింగ్ కు హాజరై పని పట్ల చూపిన డెడికేషన్ ను చూసి తాను ఎంతో ఎమోషనల్ అయ్యానని తమన్ ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. వ్యక్తిగత విషాదాన్ని పక్కనపెట్టి, ప్రొఫెషనల్ కమిట్‌మెంట్ ను నిలబెట్టుకున్న తారక్ పర్సనాలిటీ తనను ఎంతగానో ఇన్స్పైర్ చేసిందని చెప్పారు. ఇక తారక్ కు కూడా తమన్ సంగీతంపై ప్రత్యేక నమ్మకం ఉందని అంతా చెబుతుంటారు. వీరి కాంబినేషన్ లో వచ్చిన అనేక పాటలు చార్ట్ బస్టర్లుగా నిలిచాయి. మాస్ బీట్స్ తో పాటు ఎమోషనల్ సీన్స్ కు తగ్గ సంగీతాన్ని అందించడంలో తమన్ శైలి కనిపిస్తుందని అభిమానులు భావిస్తారు. ప్రస్తుతం వైరల్ అవుతున్న ఆ ఫోటోతో మరోసారి తారక్- తమన్ బాండింగ్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఒక నార్మల్ ఇన్ స్టా స్టోరీలో పిక్ పోస్ట్ చేస్తే అభిమానుల్లో ఇంత హైప్ తీసుకురావడం తారక్ క్రేజ్ కు బెస్ట్ ఎగ్జాంపుల్ అని చెప్పాలి.

# బిగ్ స్క్రీన్ బ్లాస్ట్ తర్వాత- ఓటీటీలో 'డెకాయిట్' సందడి!

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో అడివి శేష్ బాక్సాఫీస్ వద్ద సృష్టించిన సునామీ 'డెకాయిట్'. ఏప్రిల్ 10న థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా, అడివి శేష్ మార్క్ యాక్షన్ మరియు మృణాల్ ఠాకూర్ గ్లామర్‌తో ప్రేక్షకులను కట్టిపడేసింది. వెండితెరపై సక్సెస్ ఫుల్ రన్ పూర్తి చేసుకున్న ఈ ఎమోషనల్ యాక్షన్ డ్రామా, ఇప్పుడు మీ ఇంట్లోకి వచ్చేసింది. నేటి నుండే ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్‌లో స్ట్రీమింగ్ అవుతూ సందడి చేస్తోంది. ఎదురుచూపులకు తెర.. ప్రైమ్‌లోకి వచ్చేసింది: అడివి శేష్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదలైన 'డెకాయిట్' చిత్రం నెలలోపే ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈరోజు (మే 8) నుండి అందుబాటులోకి వచ్చింది. థియేటర్లలో ఈ సినిమాను మిస్ చేసిన వారు లేదా మళ్ళీ చూడాలనుకునే వారు ఇప్పుడు తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో ఈ చిత్రాన్ని వీక్షించవచ్చు. మండు వేసవిలో ఇంట్లోనే కూర్చుని ఏసీలో ఈ యాక్షన్ థ్రిల్లర్‌ను ఎంజాయ్ చేసే అవకాశం దక్కింది. అడివి శేష్ సరికొత్త మేజిక్: సాధారణంగా అడివి శేష్ అంటే ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్స్ గుర్తుకొస్తాయి. కానీ 'డెకాయిట్' కోసం ఆయన తన పంథా మార్చుకున్నారు. స్వయంగా కథ, స్క్రీన్‌ప్లే అందిస్తూ పూర్తి స్థాయి యాక్షన్ ఎంటర్టైనర్‌గా దీనిని మలిచారు. ఇక దర్శకుడు షానియెల్ డియో మేకింగ్ స్టైల్ సినిమాను హాలీవుడ్ రేంజ్‌లో నిలబెట్టింది. ఒక లవ్ స్టోరీని ఎమోషనల్ రోలర్ కోస్టర్‌లా చూపించడంలో శేష్ తన టాలెంట్ ఏంటో మరోసారి నిరూపించుకున్నారు. శేష్ సరసన నటించి మెప్పించింది. ఇక వీరిద్దరి మధ్య పండిన




కెమిస్ట్రీ సినిమాకు ప్రాణంగా నిలిచింది. కేవలం గ్లామర్ మాత్రమే కాకుండా, ఎమోషనల్ సీన్స్‌లో కూడా మృణాల్ నటన అద్భుతంగా ఉందని ఆడియన్స్ ప్రశంసిస్తున్నారు. భారీ స్టార్ కాస్ట్ – బలమైన కథ: సినిమాకు వెన్నుముకగా నిలిచింది ఇందులోని నటీనటులు. బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు అనురాగ్ కశ్యప్, వెర్సటైల్ యాక్టర్స్ అతుల్ కులకర్ణి, ప్రకాష్ రాజ్ వంటి వారు కీలక పాత్రలు పోషించారు. వీరి నటన సినిమా స్థాయిని పెంచడమే కాకుండా, కథలో గ్రిప్పింగ్ తగ్గకుండా చూసింది.



# ఫెమినా బ్యూటీ అవార్డ్స్‌లో రియా మెరుపులు.. డ్రెస్ అదిరిందిగా

అందాల భామ రియా చక్రవర్తి గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. కెరీర్ ఆరంభంలో విజేగా అలరించిన ఈ బ్యూటీ, ఆ తర్వాత వెండితెరపై తన మార్క్ చూపించింది. మధ్యలో కొన్ని వ్యక్తిగత ఒడిదుడుకులు ఎదురైనా, వాటన్నింటినీ దాటుకుని ఇప్పుడు మళ్ళీ గ్లామర్ ప్రపంచంలో ఫుల్ బిజీ అయిపోయింది. తాజాగా ఫెమినా బ్యూటీ అవార్డ్స్ కోసం రియా చేసుకున్న ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఆ మెస్మరైజింగ్ లుక్స్ మీకోసం.. రీసెంట్‌గా జరిగిన ఫెమినా బ్యూటీ అవార్డ్స్ వేడుకలో రియా చక్రవర్తి జ్యూరీ మెంబర్‌గా వ్యవహరించారు. ఈ విషయాన్ని ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేస్తూ, "జ్యూరీ డ్యూటీని బాగా ఎంజాయ్ చేశాను" అంటూ పోస్ట్ పెట్టింది. అయితే ఆ పోస్ట్‌లో ఆమె ధరించిన డ్రెస్ చూసి నెటిజన్లు ఫిదా అయిపోతున్నారు. ఆమె గ్లామర్ చూస్తుంటే కళ్ళు తిప్పుకోవడం కష్టమే అనిపిస్తోంది. ఆ డ్రెస్ స్పెషాలిటీ ఏంటి?: ఈ ఈవెంట్ కోసం రియా 'ద లిటిల్ బ్లాక్ బౌ' అనే బ్రాండ్ నుండి వచ్చిన కస్టమ్ మేడ్ గౌనును ఎంచుకుంది. షాంపైన్ కలర్ టోన్‌లో ఉన్న ఈ డ్రెస్, ఆమె బాడీ లాంగ్వేజ్‌కు పర్ఫెక్ట్‌గా సెట్ అయ్యింది. ఒక వైపు షోల్డర్ డ్రాప్ అయి ఉండి, పొరలు పొరలుగా ఉన్న ప్లీటింగ్ డిజైన్ ఆమెకు ఒక వెస్ట్రన్ ప్రిన్సెస్ లుక్ ఇచ్చింది. మోడరన్ అండ్ క్లాసిక్ స్టైల్‌ను ఈ డ్రెస్ పక్కాగా బ్యాలెన్స్ చేసింది. ఆభరణాలతో మరింత మెరుపు: ఇక కేవలం డ్రెస్ మాత్రమే కాదు, ఆమె ధరించిన జ్యువెలరీ కూడా హైలెట్ అని చెప్పాలి. ఇక ఇంట్రికేట్ డిజైన్ నగలతో రియా మరింత కలర్‌ఫుల్‌గా కనిపించింది. ఈ ఫోటోలలో ఆమె స్కిన్ టోన్ మరియు ఆ డ్రెస్ కలర్ కాంబినేషన్ చాలా రిచ్‌గా కనిపిస్తోంది. అందుకే ఈ ఫోటోలు నెట్టింట వైరల్



అవుతున్నాయి. 'తూనీగ తూనీగ' నుండి నేటి వరకు: రియా సినీ ప్రయాణం 2012లో తెలుగు సినిమా 'తూనీగ తూనీగ'తో మొదలైన సంగతి తెలిసిందే. ఆ తర్వాత బాలీవుడ్‌లో 'మేరే డాడ్ కి మారుతి' వంటి సినిమాలతో మెప్పించింది. మధ్యలో కొన్ని వివాదాలు ఆమె కెరీర్‌పై ప్రభావం చూపినా, వాటన్నింటినీ ధైర్యంగా ఎదుర్కొని మళ్ళీ స్ట్రాంగ్‌గా నిలబడింది. ఇక ఇప్పుడు తన కెరీర్‌పై పూర్తి ఫోకస్ పెట్టిన రియా, ఇలాంటి గ్లామరస్ ఫోటోషూట్స్‌తో ఫ్యాన్స్‌ను అలరిస్తూనే ఉందిరియా చక్రవర్తి చేసిన ఈ లేటెస్ట్ ఫోటోషూట్ చూస్తుంటే, ఆమె తన సెకండ్ ఇన్నింగ్స్‌ను చాలా గ్రాండ్‌గా ప్లాన్ చేసుకున్నట్టు అర్థమవుతోంది.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**